
# నల్లగొండ ప్రభాత వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 08, ఆగష్టు 2024 | 16 పేజీలు

# సాగర్‌లో కొనసాగుతున్న నీటి విడుదల



16 వ పేజీలో..

పర్యాటకుల సందడి

పర్యాటకులకు ప్రధాన డ్యాం పైకి అనుమతి లేదు

*నాగార్జునసాగర్ 07 ప్రభాతవార్త*

ప్రపంచ పర్యాటక కేంద్రంగా పేరుగాంచిన నాగార్జునసాగర్ జలాశయం వద్ద బుధవారం నాడు సాగర్ జలాశయం అందాలను తిలకించడానికి పర్యాటకులు వివిధ ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో వర్షాన్ని సైతం లెక్క చేయకుండా తరలివచ్చారు. కృష్ణా నది పరివాహక ప్రాంతంలో కొంతమేరకు వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రధాన క్రస్ట్ గేట్లను 18 మాత్రమే తెరిచి ఉంచి పది అడుగుల మేరకు గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.

- సమస్యల పరిష్కారానికి వెల్లువెత్తుతున్న ధరఖాస్తులు
- స్పష్టత ఇవ్వని ఉన్నతాధికారులు

# అధికారులు చేసిన తప్పిదాలకు మూల్యం చెల్లించుకుంటున్న అన్నదాతలు



16లో...



*భువనగిరి, ప్రభాతవార్త :*

అధికారులు చేసిన తప్పిదాలకు పలువురు అన్నదాతలు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన దుస్థితి గ్రామాల్లో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రుణమాఫీ ప్రక్రియకు శ్రీకారం చుట్టిన అధికారులు చేసిన తప్పిదాలకు ఇప్పటికే విడుదల చేసిన రూ.1 నుంచి రూ.1.5లోపు పంట రుణాలు కలిగిన అనేకమంది రైతుల పేర్లు గల్లంతయ్యాయి. ప్రభుత్వం రుణమాఫీ పథకం అమలులో రేషన్‌కార్డునే ప్రమాణికంగా తీసుకుని కుటుంబానికి రూ.2లక్షల రుణమాఫీ పథకానికి పచ్చజెండా ఊపింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అధికారుల అలసత్వంతో ఆధార్ కార్డు నమోదు చేయడంలో బ్యాంకులో పనిచేసే సిబ్బంది చేసిన తప్పిదాల పుణ్యమా అని కుటుంబాలకు సంబంధం లేని వివరాలు తోడవ్వడంతో తొలి, మలి విడత విడుదల చేసిన జాబితాలో చోటు దక్కని రైతులు అనేక మంది ఉన్నారు. ఇటు వంటి సమస్యలను

# భూ సమస్యలను నూటికి నూరు శాతం పరిష్కరిస్తాం

- రాష్ట్ర రెవెన్యూ ప్రిన్సిపల్ కార్యదర్శి, భూ పరిపాలన చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్
- భూ సమస్యల పరిష్కారం కోసమే మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశాం

2 లో..



*తిరుమలగిరి సాగర్, అగస్టు 06, ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లా తిరుమలగిరి (సాగర్) మండలంలోని భూ సమస్యలను నూటికి నూరు శాతం పరిష్కరించి రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలిపేందుకు తిరుమలగిరి (సాగర్) మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగిందని, రాష్ట్ర రెవెన్యూ ప్రిన్సిపల్ కార్యదర్శి, భూపరిపాలన చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. బుధవారం తిరుమలగిరి (సాగర్) మండలం చింతలపాలెం గ్రామంలో భూ సమస్యల పరిష్కారం నిమిత్తం రైతులతో ఏర్పాటు చేసిన గ్రామ సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బూములకు సంబంధించిన సమస్యలన్నింటికీ పరిష్కారం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతమున్న భూ యాజమాన్య హక్కు చట్టంలో (అర్‌వోఅర్) కొన్ని సాదాబైనామ విరాసత్ వంటి సమస్యలు తీర్చడానికి నిబంధనలు లేనందున ఈ సమస్యల పరిష్కారం నిమిత్తమై కొత్త చట్టాన్ని తీసుక రావాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించినట్లు తెలిపారు. ఈ క్రమంలో రెవెన్యూ చట్టంలో

# మిర్యాలగూడలో ఘరానా మోసం

*మిర్యాలగూడ, అగస్టు 7 ప్రభాతవార్త*

**అప్పు కోసం వచ్చిన రుణ బాధితుడికి అప్పు ఇవ్వక పోగా అతని వద్ద నుంచే 60లక్షలు కొల్లగొట్టిన ఘరానా మోసం బుధవారం మిర్యాలగూడలోవెలుగు చూసింది. మిర్యాలగూడ ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో నల్లగొండ ఎస్‌పి శరత్‌చంద్రపవార్ మోసం జరిగిన తీరును విలేకర్ల సమావేశంలోవెల్లడించారు. హైద్రా బాద్‌లోని చందానగర్‌కు చెందన మహ్మద్ అబ్దుల్ సమీర్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. వ్యాపార లావాదేవీల కోసం అత్యావసరంగా రూ.5కోట్ల నగదు అవసరం పడ్డాయి. దీంతో శ్రీకాంత్ అనే మధ్యవర్తి ద్వారా మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన కండేల గణేష్, మల్లిఖార్జున్‌లను సంప్రదించగా వారు**



8లో...

24గంటల్లో డబ్బు రికవరీ చేసిన పోలీసులు

వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్‌పి శరత్ చంద్రపవార్

# శుభ ముహూర్తాలకు వేళాయె


-ముందస్తుగా ఫంక్షన్ హాల్స్ బుకింగ్

-శుభ కార్యక్రమాల పనుల్లో పురోహితులు

-గ్రామాల్లో నెలకొన్న సందడి

*ప్రభాతవార్త, సూర్యాపేట:*

కొద్దిరోజులుగా బ్రేక్పడిన శుభ ముహూర్తాలు ప్రారంభమవుతున్నాయి. మూడు మాసాలుగా గ్రామాల్లో, పట్టణాల్లో మంచి రోజులు లేక పోవడంతో శుభ కార్యక్రమాలు జరగలేదు. ఏప్రిల్ 15 నుండి మంచి రోజులు లేక పోవడంతో గృహప్రవేశాలు, శంకు స్థాపనలు, వివాహాలు తదితర శుభ కార్య క్రమాలు నిలిచి పోయాయి. బుధవారం నుండి మంచి రోజులు ఉండ డంతో కార్య క్రమాల నిర్వహణపై దృష్టి సారిం చారు. శ్రావణ మాసం కావ డంతో శుభ



9లో...

# ఎడతెరిపి లేకుండా వర్షం

జిల్లా వ్యాప్తంగా 305.2 మి.మీటర్ల వర్షపాతం నమోదు



16లో...

*నేరేడుచర్ల ఆగష్టు 7 ప్రభాతవార్త*

సూర్యాపేట జిల్లావ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు వర్షానికి బుధవారం 305.2 వర్షపాతం నమోదైంది. మంగళవారం ఉదయం నుండి బుధవారం ఉదయం వరకు జిల్లావా ్యప్తంగా 13.3 సరాసరి వర్షపాతం నమోదైంది. నాగారంలో 2.8, తిరుమలగిరి 3.1, తుంగతుర్తి 2.5, మద్దిరాల 6.7, నూతనకల్3.4, జాజిరెడ్డిగూడెం 6.0, సూర్యాపేట 29.7, ఆత్మకూర్ ఎస్ 11.4, మోతే 11.8, చివ్వెంల

# భూ సమస్యలను నూటికి నూరు శాతం పరిష్కరిస్తాం

మొదటి పేజీ తరువాయి

నల్లగొండ జిల్లా తిరుమలగిరి (సాగర్) మండలంలోని భూ సమస్యలను నూటికి నూరు శాతం పరిష్కరించి రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలిపేందుకు తిరుమలగిరి (సాగర్) మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగిందని, రాష్ట్ర రెవెన్యూ ప్రిన్సిపల్ కార్యదర్శి, భూపరిపాలన చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. బుధవారం తిరుమలగిరి (సాగర్) మండలం చింతలపాలెం గ్రామంలో భూ సమస్యల పరిష్కారం నిమిత్తం రైతులతో ఏర్పాటు చేసిన గ్రామ సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భూములకు సంబంధించిన సమస్యలన్నింటికీ పరిష్కారం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతమున్న భూ యాజమాన్య హక్కు చట్టంలో (ఆర్వోఆర్) ఎలాంటి సాదాబైనామా విరాసత్ వంటి సమస్యలు తీర్చడానికి నిబంధనలు లేనందున ఈ సమస్యల పరిష్కారం నిమిత్తమై కొత్త చట్టాన్ని తీసుక రావాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించినట్లు తెలిపారు. ఈ క్రమంలో రెవెన్యూ చట్టంలో



పారదర్శకత తీసుక వచ్చేందుకు కొత్త చట్టం తేవాలన్న ఉద్దేశంతో ముసాయిదా చట్టాన్ని రూపొందించడం జరిగిందన్నారు. తిరుమలగిరి (సాగర్) మండలాన్ని భూ సమస్యల పరిష్కారంలో పైలెట్ మండలంగా తీసుకునే విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయిలో చర్చించిన అనంతరం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర శాసన సభలో ప్రకటన చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉన్న చట్టంలో కొన్ని సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం లేదని, వీటిని దృష్టిలో ఉంచుకొని నూతన చట్టం తీసుక రావాలని ప్రతిపాదించి దాన్ని రాష్ట్ర వ్యాప్తంగా రైతులు, ప్రజల్లోకి తీసుక వెళ్లి సూచనలు, సలహాలతో తీసుకోవడం జరిగిందన్నారు. రానున్న నూతన చట్టం తప్పనిసరిగా దీర్ఘకాలం రైతులకు ఉపయోగపడుతుందన్న నమ్మకాన్ని ఆయన వెలిబుచ్చారు. మండలంలోని భూ సమస్యలను అన్నిటిపై అధ్యయనం చేసి ఒక్కో సమస్యను పరిష్కరిస్తామని, ముఖ్యంగా ఫారెస్టు, రెవెన్యూ సంబంధించిన సమస్యలు, అలాగే ఇతర సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని తెలిపారు. సమస్యలన్నింటిని నూటికి నూరు శాతం పరిష్కరించేందుకు కృషి చేసి మండలాన్ని రాష్ట్రానికి మార్గదర్శకంగా చేసేలా కృషి చేస్తామన్నారు.

**భూ సమస్యలు లేకుండా చేసేందుకే మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశాం**

**- జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి**

భూ సమస్యలు లేకుండా చూసేందుకే మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. ధరణి, భూమికి సంబంధించిన సమస్యలను పరిష్కరించి రైతులకు భూ సమస్యలు లేకుండా చేయాలన్న ఉద్దేశంతో తిరుమలగిరి (సాగర్) మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు మండలంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. భూ సమస్యల పరిష్కారం నిమిత్తం పైలెట్ మండలానికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, ఐదు మండల బృందాలను, 10 మంది సర్వేలను నియమించామని, గత సోమవారం నుంచి సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో ప్రత్యక్షంగా తెలుసుకునే నిమిత్తం రాష్ట్ర రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ చింతలపాలెం గ్రామానికి వచ్చినట్లు ఆయన వెల్లడించారు. మండలంలో మొత్తం 14 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని, కృష్ణానది తీర ప్రాంతంలో





అటవీ, ప్రభుత్వ, పట్టాభూములు ఉన్నాయని, అయితే ఈ భూములలో కొంత మందికి పట్టాలు లేకపోవడం, కొంత మందికి పట్టాలు ఉన్న భూమి లేకపోవడం వంటి సమస్యలతో ఉన్నారని తెలిపారు. మొత్తం మండలంలో 11246 ఎకరాల విస్తీర్ణంలో భూములు ఉన్నాయని, ఇందులో 1260 ఎకరాలు అటవీ భూములు ఉన్నాయని, 3,931 ఎకరాలు మాత్రం ధరణిలో వచ్చిందని, ఇంకా సుమారు 7 వేల ఎకరాల ధరణిలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. వివిధ భూ సమస్యలన్ని మండలంలోని 7 గ్రామాల్లో ఎక్కువగా ఉన్న దృష్ట్యా దీని ఆధారంగా తిరుమలగిరి (సాగర్) మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్లు చెప్పారు. వీటితో పాటు ఆర్వోఆర్‌లో సైతం సమస్యలు ఉన్నాయని, మండలం మారుమూల మండలం కావడం, గిరిజన ప్రజలు ఎక్కువగా ఉండడం వలన అవగాహన



లేని కారణంగా గతంలో ఆర్వోఆర్ రికార్డులు అప్డేట్ కాలేదని, పట్టాలు ఇచ్చిన వారికి కూడా రికార్డుల్లో రాకపోవడం జరిగిందని తెలిపారు. మండలం లోని ఉన్న రెవెన్యూ, ఫారెస్టు, వదిలేసిన భూములు, పట్టా భూములలోని సమస్యలను ఆయన కూలంకశంగా వివరించారు. ప్రత్యేకించి చింతలపాలెం గ్రామంలో సుమారు 6 వేల ఎకరాలకు పట్టాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని, అలాగే పట్టాలు ఇచ్చిన 3900 ఎకరాలలో ఉన్న బోగస్ పట్టాలను తొలగించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

**గ్రామంలో సమస్యలు తెలుసుకునేందుకు రెవెన్యూ ఉద్యోగిని ఏర్పాటు చేయాలి**

**- సీసీఎల్ కార్యాలయాధికారి లచ్చిరెడ్డి**

గ్రామంలో సమస్యలు తెలుసుకునేందుకు రెవెన్యూ తరుపున తప్పనిసరిగా ఒక ఉద్యోగిని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. భూ సమస్యలకు ఏదో రకంగా పరిష్కారం తెలుసుకునేందుకు కృషి చేస్తున్నామని, అందులో భాగంగానే తిరుమలగిరి (సాగర్) మండలం చింతలపాలెం గ్రామానికి వచ్చినట్లు ఆయన వెల్లడించారు.

**భూములకు సంబంధించి కొత్త చట్టం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది**

**- ధరణి కమిటీ సభ్యులు, ప్రముఖ న్యాయవాది భూమి సునీల్**

భూములకు సంబంధించి ప్రస్తుతం ఉన్న చట్టంలో కొన్ని సమస్యల పరిష్కారానికి మార్గం లేనందున కొత్త చట్టం తీసుకొచ్చే ఆలోచనలో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. భూమి ఉండి కాగితాల్లో లేని వారు, కాగితాలు ఉండి భూమి లేనివారు ఉన్నారని, ఎట్టి పరిస్థితుల్లో భూమి ఉన్న ప్రతి ఒక్కరికి హక్కు ఉండాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించిందని ఇందులో భాగంగానే పాత చట్టంలో సమస్యల పరిష్కారానికి అవకాశం లేదని గుర్తించి నూతన చట్టంలో వాటిని పొందుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

**భూసమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర స్థాయి అధికారులు రావడం సంతోషంగా ఉన్నది**

**- ఎంపీటీసీ కాశయ్య**

భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్రస్థాయి అధికారుల బృందం తమ గ్రామానికి రావడం సంతోషంగా ఉందని పలువురు రైతులు అన్నారు.



తాను ఎన్నో ఏళ్ల నుంచి పోరంబోకు భూములు సాగు చేసు కుంటున్నా మన్నారు. అయితే తమకు ఎలాంటి పట్టాలు లేవు. రెండేళ్ల కింద సర్వే నిర్వహించినప్పటికీ పట్టాలు రాలేదు. భూమి ఖాళీ లేదని రెవెన్యూ అధికారులు చెబు తున్నారు. అందరూ ఎస్సీ, ఎస్టీ, బీసీ వారే ఉన్నందున తమ సమస్యను పరిష్కరించి పట్టాలివ్వాలి.

**భూములకు పట్టాలు లేనందున రైతుబంధు, రుణమాఫీ ఎలాంటి లబ్ధి రావడం లేదు**

**- రైతు రామయ్య**

భూములకు పట్టాలు లేనందున రైతుబంధు, రుణమాఫీ ఎలాంటి లబ్ధిరావడం లేదు. అందువలన భూమి సర్వే చేయించి నిజమైన వారికి పట్టాలివ్వాలి. అలాగే గ్రామంలోని సీతారామస్వామి ఆలయానికి సంబంధించి భూసమస్య పరిష్కరించాలి, దొంకదారిని చూపించాలి

**వదిలేసిన భూములను సాగు చేసుకుంటున్నాం**

**- మునినాయక్, నాయకునితండా**



వదిలేసిన భూములకు సంబంధించి సాగు చేసుకుంటున్నాము. 5 దశాబ్దాల కాలంగా కబ్జాలో ఉన్నాము. కానీ పట్టాలు లేవు. ఎలాంటి రికార్డులు లేనందున రుణమాఫీ, రైతు బరోసా వంటివి రావడం లేదు. వీటికి శాశ్వత పరిష్కారం చూపించాలి

**ప్రభుత్వం నుంచి ఎలాంటి లబ్ధి అందడం లేదు**

**- శ్రీనునాయక్, నాగార్జునపేట**



తమ భూములకు ఆధారాలు లేనందున బ్యాంకు రుణాలు, ప్రభుత్వం నుంచి ఎలాంటి లబ్ధి అందడం లేదు. న్యాయమైన రైతులకు పట్టాలివ్వాలి.

**కొంత మందికి పట్టాలు ఉన్నాయి**

**- కొండల్ గోడుమల్క**



కొంత మందికి పట్టాలు ఉన్నాయి. కొంత మంది పోరంబోకు భూములు దున్నుకుంటున్నారు. కొంత మంది పేర్లు రికార్డుల్లో చేర్చలేదు. రైతులకు న్యాయం చేయాలి

**పొలం కోసం చదువును వదిలేశాను: బిచ్చానాయక్ సవరతండా**

నేను ఇంటర్ వరకు చదువుకున్నాను. గ్రామంలో 10 ఎకరాల పొలం ఉంది. పొలం కోసమే చదువు వదిలేసి గ్రామానికి వచ్చాను. సర్వే నెంబర్ 22, 222, 223లో మా పొలాలు ఉన్నాయి. సర్వే చేసి అవి పట్టా భూముల లేక ప్రభుత్వ భూముల్లో చెప్పాలి

**గతంలో ప్రభుత్వం పట్టాభూమి ఇచ్చింది: మారయ్య, బోడుమల్క**

గతంలో ప్రభుత్వం తమకు పట్టా భూమి ఇచ్చింది. గత ప్రభుత్వం హయాంలో రద్దు చేశారు. ధరణిలో తమ పేర్లు రాలేదు. భూమిలేని వారికి పట్టాలు ఉన్నాయి. వారికి రైతుబంధు, రైతు బీమా అన్ని ఇస్తున్నారు. నిజమైన రైతులను గుర్తించి పట్టాలు ఇవ్వాలి

**పట్టాలు ఉన్నాయి- నెల్లికల్ గ్రామ రైతు**

పట్టాలు ఉన్నాయి. కాసర పహానిలో పేరు ఉన్నప్పటికీ పొలం సాగు చేసేందుకు వెళితే అటవీ శాఖ అధికారులు అటవీ భూమి అని ఇబ్బందులు పెడుతున్నారు. సమస్యకు పరిష్కారం చూపించాలి ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డీఎఫ్‌వో రాజశేఖర్, భూ సమస్యల పరిష్కారాన్ని నియమించబడిన డిప్యూటీ కలెక్టర్ సుబ్రమణ్యం, ఆర్డీవో శ్రీనివాసరావు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, హరి, శ్రీనివాస్, శర్మ, దశరథ్‌నాయక్, తిరుమలగిరి డీటీ ఖాదర్, జంగాల కృష్ణయ్య, జవహర్ లాల్, ఆయా మండలాల బృందాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మొక్కల పెంపకంపై దృష్టి సారించాలి

## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

*డిండి, ఆగస్టు 7,(ప్రభాతవార్త)*

డిండి మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరై, అధికారులతో మరియు పార్టీ శ్రేణులతో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమానికి ఇంకా మెరుగ్గా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కార్యక్రమాలను నిర్వహించాలని పరిశుభ్రత విషయంలో ఎలాంటి రాజీపడవద్దన్నారు. పిచ్చి మొక్కలు గడ్డి తొలగించాలని అన్ని మురుగు కాలువలను శుభ్రం చేయాలన్నారు. రహదారులపై వర్షపు నీరు నిలువ ఉండకుండా గుంతలన్నీ పూడిచివేయాలని అధికారులను ఆదేశించారు. పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతివనాలు, వైకుంఠధామాలు, రహదారులకు ఇరువైపులా మొక్కలను పాఠశాలలో, అన్ని ప్రభుత్వ సంస్థల్లో మొక్కలు నాటి నూరు శాతం లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. పాఠశాల విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. తాగునీటి సరఫరా సంరక్షణపై దృష్టి సారించి ప్రతి జనాభాకు 10 వ్యక్తిగత జోక్స్ ఫీట్లు ఒక కమ్యూనిటీ సో ఫీట్లను నిర్మించాలన్నారు. గ్రామాలలో ఉన్న మురికి కాలువలను శుభ్రపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్‌రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ జాలే నర్సింహారెడ్డి, బుచ్చిరెడ్డి, పార్టీ నాయకులు భాస్కర్‌రెడ్డి, నాగార్జున రెడ్డి, జంగారెడ్డి మాజీ సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, గుర్రం రాములు, మూడవత్ భీముడు లక్పతినాయక్, లక్ష్మారెడ్డి, రామ లక్ష్మయ్య, పర్వతాలు, పోషాల్, పోలం లక్ష్మణ్, వావిళ్ళ సలయ్య, ఏం ఎ ఖలీం, గడ్డమీది సాయి, పున్న దినేష్, సాయి బాబా, తాసిల్దార్ అంబటి ఆంజనేయులు, ఎంపీడీవో డానియల్, ఎంఈఓ సామ్యా నాయక్, ఆర్ఐ శ్యామనాయక్, పంచాయతీ కార్యదర్శి జంగయ్య, ఏపీవో జయరాజు అంగన్వాడి సూపర్వైజర్ రేణుక అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## యుద్ధ ప్రాతిపాదికన వరద కాల్వ గండిని పూడ్చాలిః మాజీ ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 7ః



అనుముల మండలం మారేపల్లి గ్రామం 36వ కిలో మీటర్ వద్ద వరద కాల్వకు పడిన గండిన యుద్ధప్రాతిపదికన పూడ్చాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం వరద కాల్వకు పడిన గండి ప్రాంతాన్ని అయన రైతులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈవరద కాల్వ ద్వారా సుమారు 50వేల ఎకరాలకు సాగునీరందడమే కాకుండా 30 చెరువులను, కుంటలను నింపుతుందన్నారు. తక్షణమే గండిని పూడ్చి రైతులకు సాగునీరు అందించాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, తాటి సత్యపాల్, మజ్జిగపు వెంకట్‌రాంరెడ్డి, నర్సి రెడ్డి సత్తయ్య, ఈదయ్య, అనంద్, శ్రీకాంత్, అంజయ్య, కామెర్ల జానయ్య, నల్లగొండ సుధాకర్, సురభి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం - పచ్చదనం ప్రతి ఒక్కరి బాధ్యత

హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 7ః



స్వచ్ఛదనం - పచ్చదనం ప్రతి ఒక్కరి బాధ్యత అని అనుముల మండల ఎంపీడీవో సుజాత అన్నారు. బుధవారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెం, కొత్తపల్లి గ్రామాల్లోని జెడ్‌పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శుభ్రంగా ఉంటూ తమ పరిసరాలన శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు సురక్షితమైన నీటిని వినియోగించుకోవాలని, పాఠశాల అవరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎమ్‌లు, అశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ వద్ద ప్రత్యేక పూజలు

నాగార్జునసాగర్ 07 ప్రభాతవార్త

నాగార్జునసాగర్‌లో రెండు సంవత్సరాల తర్వాత కృష్ణమ్మ తల్లి పరుగులు పెడుతూ నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారడంతో నంది కొండ మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ హీరేకార్ రమేష్ జి ఆధ్వర్యం లో కుటుంబ సమేతంగా కృష్ణమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి పసుపు, కుంకుమ, చీర, సారేతో కృష్ణమ్మ తల్లికి ఘన స్వాగతం పలికారు. ప్రతి సంవత్సరం ఇదే మాదిరిగా నాగార్జునసాగర్ డ్యాం నిండాలని తెలంగాణ రాష్ట్రంలోని రైతులందరు పచ్చని పంటలతో సుభిక్షంగా ఉండే విధంగా కృష్ణమ్మ తల్లి దీవించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో హీరేకార్ రాధిక భాయి, హీరేకార్ జమునాబాయి, హీరేకార్ లలితా బాయి, హీరేకార్ నవీన్, అంబికా, రాంబాబు, పూజారి మోహన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి,గుట్కాలను విక్రయిస్తే కఠిన చర్యలు


...ఎస్ఐ రవీందర్



**పెన్‌పహాడ్,7ఆగష్టు,ప్రభాతవార్త:**మండలంలోని గ్రామాల్లో గంజాయి, గుట్కా వంటి మాదక ద్రవ్యాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని స్తానిక ఎస్ఐ పెరిక రవీందర్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలో గంజాయి,గుట్కా నివారణపై ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు. మాదకద్రవ్యాల బారిన పడి ఆరోగ్యాలు కోల్పోవడమే కాకుండా ,కుంటుంబాలు దూరం అవుతాయని అన్నారు.ప్రభుత్వం వాటిపై నిఘా ఏర్పాటు చేసిందని ,వాటికి దూరంగా ఉండాలని,విటిని విక్రయించినా,సే నవించినా కఠిన శిక్షలు ఉంటాయన్నారు.యువత చెడు మార్గాలవైపు వెళ్లకుండా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు.మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. వాహన దారులు వాహనాలు నడిపేటప్పుడు తమ వెంట సరైన పత్రాలను ఉంచుకోవాలని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ నూతన చట్టాల ప్రకారం నడుచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,యువత,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురికి తీవ్ర గాయాలు

చిలుకూరు, ఆగష్టు 7 ప్రభాతవార్త :



గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన బుదవారం జరిగింది, స్థానికులు బందువులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పాత కొండాపూరం గ్రామంలో ఉదయాన వంట చేసే క్రమంలో గ్యాస్ సిలిండర్ లికేజి అయ్యి ఈ ప్రమాదంలో ఒకే కుటంబానికి చెందిన మేరిగ గురవయ్య, అతని కుమారుడు అరుణ్ గోపాల్, కోడలు శిరీషాకు తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటన స్థలంలో ఉన్న స్థానికులు క్షతగాత్రులను కోదాడ ఆసుపత్రికి తరలించడంతో వైద్య సేవలుఅందించి, వైద్యులు అనంతరం సూర్యపేట ప్రభుత్వ ఆసుపత్రి రిపర్ చేశారు. సూర్యపేటలో బదితులను పరిశీలంచి ఆముగ్గురి ఆరోగ్య పరిస్థిలి విషమంగా ఉండటంలో హైదరాబాద్ తరలించారు. కేస్ దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ రాంబాబు తెలిపారు.

## అంజమ్మ మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి నివాళి

చిట్యాల రూరల్, ఆగస్టు 07, ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన వెలిమినేడు పిఏసిఎస్ మాజీ చైర్మన్ రుద్రారపు భిక్షపతి మాతృమూర్తి రుద్రారపు అంజమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆగ్రామంలోని మృతురాలి నివాసానికి వెళ్ళి అంజమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలి కుమారులను పరామర్శించి, ఓదార్చారు. ఆమె మృతిపట్ల ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ జిల్లా నాయకులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, మండల ఉపాధ్యక్షుడు వలిగొండ రామచంద్రం, గ్రామశాఖ అధ్యక్షుడు పెరిక సైదులు, మాజీ సింగిల్‌విండో డైరక్టర్ గురిజ శంకరయ్య, నాయకులు పొలిమెర నవీన్, పెరిక రాజు, వలిగొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## పొలంవరం పంచాయితీలో కేసు నమోదు చేస్తున్నారని యువకుడి ఆత్మహత్యయత్నం

నేరేడుచర్ల ఆగష్టు 7 ప్రభాతవార్త



పొలంవరం పంచాయితీలో తనపై కేసు నమోదు చేస్తున్నారని ఆందోళనకు గురైన గిరిజన రైతు మాలోతు అనిల్ (27) పోలీస్‌స్టేషన్ ఎదుటే పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడిన సంఘటన బుధవారం నేరేడుచర్లలో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి ఎస్ఐ రవీందర్‌నాయక్ తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల మండలం బూర్గులతండా గ్రామపంచాయితీకి చెందిన లావూరి భారతి, మాలోతు మంగ్తిలకు పక్కపక్కనే వ్యవసాయ పొలాలు ఉన్నాయి. ఈనెల 4న వరం చెక్కిన విషయంలో తలెత్తిన వివాదంలో ఇరు వర్గాల నడుమ తోపులాట జరిగింది. దీంతో బుధవారం లావూరి భారతి ఫిర్యాదు చేసేందుకు పోలీస్‌స్టేషన్‌కు వచ్చింది. సంఘటన విషయమై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి రావాల్సిందిగా కానిస్టేబుల్‌ను పంపించానన్నారు. ఇరువురు, ఇరువర్గాల పెద్ద మనుషులు పోలీస్‌స్టేషన్‌కువచ్చి చర్చ జరుపుతుండగా భారతి కుమారుడు నరేందర్ తన తల్లిపై మంగ్లి కుమారుడు అనిల్ దాడికి పాల్పడ్డాడని, ఎట్టి పరిస్థితుల్లో అనిల్‌పై కేసు నమోదు చేయాలని పట్టుబట్టగా తనపై కేసు నమోదు చేస్తారని ఆందోళనకు గురై పోలీస్ స్టేషన్ నుండి బయటకు వెళ్లి గేటు ఎదుట వెంట తెచ్చుకున్న పురుగుల మందు బాటిల్ విప్పదీసి తాగే ప్రయత్నం చేయగా వెంటనే అప్రమత్తమైన హోంగార్డు వెంకటయ్య పురుగుమందు బాటిల్‌ను లాగేసుకున్నట్లు తెలిపారు. ముందు జాగ్రత్తగా అనిల్‌ను వెంటనే చికిత్స నిమిత్తం పోలీస్ వాహనంలో మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. అనిల్ పురుగుల మందు బాటిల్ మాత్రమే తీయడంతో తాగలేదని ఎలాంటి ప్రమాదం లేదని ఎస్ఐ పేర్కొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు సైదానాయక్ మృతి

నేరేడుచర్ల ఆగష్టు 7 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం ముసి ఒడ్డుతండకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు సైదానాయక్ బుధవారం గుండెపోటుకు గురై మృతి చెందారు. సైదా మృత దేహాన్ని నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి, పాలకవీడు ఎంపిపి భూక్య గోపాల్, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ధూళిపాల ధనుంజయనాయుడు, సిపిఎం నాయకులు కె.నాగేష్, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ పార్టీల నాయకులు సైదానాయక్, లక్ష్మి తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

## ప్రమాదవశాత్తు పురి గుడిసె దగ్ధం

పెద్దవూర, ఆగస్టు 7 ప్రభాతవార్త:



మండలంలోని తెప్పల మడుగు గ్రామంలో తరి రమేష్ పూరి గుడిసె బుధవారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు దగ్ధమైంది. బాధితుడు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి పూరి గుడిసె దగ్ధమైంది. అందులో వంట సామాగ్రి, బియ్యం, బట్టలు, విలువైన దస్త్రాలు, రైతు రుణమాఫీ రూ.75వేలు, ఆస్తి విలువ సుమారుగా రూ.3లక్షల నష్టపరిహారం జరిగినట్లు వినతిలో పేర్కొన్నారు. ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేయాలని కోరారు.

# రహదారిపై గుంతను తవ్వారు.. వదిలేశారు...

**–పట్టించుకోని మిషన్ భగీరథ, గ్రామపంచాయతీ అధికారులు**

**కోదాడ ప్రభాతవార్త:**

మరమ్మత్తుల కోసం గుంతలు తవ్వి పూడ్చకుండా వదిలివేయడంతో అనంతగిరి మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ ఇటీవల కాలంలో అనంతగిరి నుండి సింగవరం వరకు ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా వాయిల సింగారం రామాలయం సమీపంలో పైపుల నిర్మాణంలో కాలువలు తవ్వే క్రమంలో గ్రామంలోని నీటి ట్యాంకు ద్వారా ఇండ్లకు సరఫరా చేసే పైపులైన డ్యామేజ్ కావడంతో మరమ్మత్తులు చేయకుండా వదిలేసి వెళ్లిపోయారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇటీవల నిర్మించడంతో, వర్షాకాలం కావడంతో కురుస్తున్న వర్షం దాటికి పైపులైను మట్టి కృంగిపోవడంతో అనేక రకాల ఇబ్బందులు పడాల్సి వస్తుందని గ్రామస్తులు



ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు గుడి మరొకవైపు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిత్యం రద్దీగా ఉండే రహదారిపై పైపులైన్ మరమ్మతులు చేయకపోవడం, గుంటలు పూడ్చక పోవడంతో రాత్రిపూట ఇబ్బందిగా మారింది అంటున్నారు. దీనికి తోడు పైప్‌లైన్ మరమ్మత్తు చేయకపోవడంతో బురద నీరు ఇళ్లలోకి వస్తుందని, దాని ద్వారా అనేక రకాల రోగాలు ప్రబలే అవకాశం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ పైపుల మరమ్మత్తులు చేయించి గుంతలను పూడ్చాలని డిమాండ్ చేస్తున్నారు.

## చిత్తడిమయంగా మారిన అంతర్గత రహదారులు

**నడిగూడెం,ఆగష్టు07, ప్రభాతవార్త :**

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామాలలో అంతర్గత రహదారులు చిత్తడిమయంగా మారాయి. సీసీ రోడ్లు నిర్మించినప్పటికి డ్రైనేజీ వ్యవస్థ హస్తవ్యస్తంగా ఉండడంతో రోడ్లపై నీరు నిల్వ ఉంటుంది. దోమలు వ్యాపిస్తున్నాయి. దీంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం నెలకొంది. ముఖ్యంగా ఆయా గ్రామాలలో అధికారులు దోమల నివారణ చర్యలను చేపట్టారు. దోమల నివారణ మందులను పిచికారి చేస్తున్నారు. పలు వీధుల్లో అంతర్గత రోడ్లు గుంతలమయంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వర్షాలకు బురదమయంగా తయారయ్యాయి. నడిగూడెం, రామాపురం, తెల్లబెల్లి, రత్నవరం, సిరిపురం, వల్లాపురం, తదితర గ్రామాలలో




రహదారుల పరిస్థితి అధ్వానంగా తయారైంది. అంతర్గత సీసీ రోడ్లను నిర్మించినప్పటికే పలు వీధుల్లో మెటల్ రహదారులు ఉండడంతో వర్షాలకు బురదమయంగా మారుతున్నాయి. దీంతో పాదాచారులు సైతం నడిచి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. అంతర్గత సీసీ రోడ్లను నిర్మించి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## మండలంలో ముమ్మరంగా వరి నాట్లు

**నడిగూడెం,ఆగష్టు07, ప్రభాతవార్త :**

సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేయడం, వర్షాలు కురుస్తుండడంతో మండలంలో వరినాట్లు వేసే కార్యక్రమానికి రైతులు ముమ్మరం చేశారు. ఆయకట్టు లేని గ్రామాల్లో వరినాట్లు ఊపందుకున్నాయి. నడిగూడెం, రామాపురం, సిరిపురం, చాకిరాల, రత్నవరం, శ్రీరంగాపురం రామ చంద్రాపురం, తదితర గ్రామాలలో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్న మయ్యారు. సాగర్ ఎడమ కాలువ నీరు విడుదలచేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వానాకాలం వ్యవసాయ పనులు వేగవంతం చేశారు. నెల రోజుల క్రితమే నారుమల్లు పోసిన రైతులు నాట్లు వేస్తున్నారు. సాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండడంతో ఈ ఏడాది రెండు పంటలకు సాగునీటి సమస్య ఉండదని ఆశించిన పంట దిగుబడి సాధించవచ్చునని రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. శ్రీవరి సాగు పద్దతిలో కూడా రైతులు వానాకాలం వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చునని రైతులు శ్రీవరి సాగు పద్దతికి మొగ్గు చూపారు. ఈ ఏడాది అదునులోనే వరినాట్లు వేస్తుండడంతో ఆశించిన దిగుబడి పొందవచ్చునని రైతులు భావిస్తున్నారు. మరో వారం రోజుల్లో మండలంలోని ఆయకట్టు లేని గ్రామాల్లో వరినాట్లు పూర్తి చేయనున్నారు.

## రౌండ్ టేబుల్ సమావేశం

**నడిగూడెం,ఆగష్టు07, ప్రభాతవార్త :**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టం అమలుపై ఈ నెల 8న కోదాడలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే రౌండ్ సమావేశాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయకపోవడంతో శ్రమ దోపిడికి గురవుతున్నారని అన్నారు. సమగ్ర చట్టం ద్వారానే వారి అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆశాజనకంగా లేదన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి రాజకీయ నాయకులు, ప్రజాసంఘాలు, మహిళలు, విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నడిగూడెం,ఆగష్టు07, ప్రభాతవార్త : గ్రామపంచాయతీలలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మండల సీఐటీయూ కన్వీనర్ మల్లెల వెంకన్న, సీఐటీయూ నాయకులు సీ.హెచ్.నాగరాజు కోరారు. ఈ నెల 8న బంద్ పాటించాలన్నారు. మంచినీటి సరఫరా నిలిపివేయాలని, పారిశుద్ధ్య పనులు చేపట్టవద్దని అన్నారు. పనులు చేయకుండా నిలిపి వేసి నిరసన తెలియజేయాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు చాలీచాలని వేతనాలతో నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. నెలకు రూ.8,500 వేతనం చెల్లిస్తున్నప్పటికి నెలవారీగా ఇవ్వకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. సర్వీసును క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు.

## రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

**మునగాల ప్రభాతవార్త:**

ఆగస్టు 8వ తేదీన గురువారం ఉదయం 11 గంటలకు కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆవరణలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ కేటాయింపులు, వ్యవసాయ కార్మికుల వాటా, అలాగే కనీస వేతన చట్టం అమలుపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆరె రామకృష్ణారెడ్డి, సోమపంగు జానయ్య బుధవారం ఒక ప్రకటనలకు తెలిపారు. ఈ నేపథ్యంలో కోదాడ పట్టణంలో జరుగు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు సన్మానం

**మునగాల ప్రభాతవార్త:**



తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఆంజనేయులు మాటా ్లడుతూ.. ఉద్యోగులు ఎక్కడ పనిచేసినప్పటికీ ప్రజల మన్నాలను పొందా లన్నారు. ప్రతి ఉద్యోగికి బదిలీ సహజమన్నారు. అనంతరం మునగాల తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా సంజీవరావు, ఎంఆర్ఐగా రాధ, సర్వేయర్‌గా సరిత, జూనియర్ సహాయకులుగా శంకర్ పనిచేసి బదిలీ అయిన వారికి కార్యాలయంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ఐలు రామారావు, అజయ్, సీనియర్ అసిస్టెంట్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## వానరానికి దహనసంస్కారాలు

**నడిగూడెం,ఆగష్టు07, ప్రభాతవార్త :** మండలంలోని సిరిపురం గ్రామంలో బుధవారం వానరం (కోతి) మృతిచెందింది. గుర్తించిన గ్రామస్తులు సాంప్రదాయం ప్రకారం వానరానికి దహన సంస్కారాలు నిర్వహించారు. గ్రామ వెలుపల స్థలంలో గోతి తీసి సాంప్రదాయబద్దంగా పూజా కార్యక్రమాలను చేపట్టి వానరానికి దహన సంస్కారాలు చేశారు. వానరాన్ని ఆంజనేయస్వామిగా పూజిస్తున్న నేపథ్యంలో గ్రామస్తులు ఈ నిర్ణయం తీసుకుని దాహన సంస్కారాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు యాదగిరి, రమేష్, ప్రసాద్ ,నాగేశ్వరరావు, సత్యనారాయణ, బుచ్చిరాములు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ వార్త



## క్రీడలతో మానసిక ఉల్లాసం

**కోదాడ ప్రభాతవార్త:**



మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని కోదాడ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి భవ్యలు అన్నారు. బుధవారం పట్టణంలోని కోర్టు ఆవరణలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కోదాడ ఆర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి నిర్వహిస్తున్న క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. క్రీడలు ఐకమత్యం, స్నేహభావం పెంపొందించడంతోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఒత్తిడి నుంచి బయటపడేందుకు న్యాయవాదులు, సిబ్బంది క్రీడా పోటీల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ఆర్‌కే మూర్తి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, జనరల్ సెక్రటరీ చింతకుంట్ల రామిరెడ్డి, కోడారు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన

**కోదాడ ప్రభాతవార్త:**



మండల పరిధిలోని గుడిబండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూరల్ సీఐ రజిత రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాలపై బుధవారం అవగాహన సదస్సు ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కా విక్రయాలు వినియోగములపై పటిష్టంగా పనిచేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో, పాఠశాలలు, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల వల్ల మోసాలకు గురి కావద్దన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ హెడ్మాస్టర్ శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి

**కోదాడ ప్రభాతవార్త:** పట్టణంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ట్రాన్స్కో ఏడీఈ మెండె వెంకన్న అన్నారు. బుధవారం విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారానికై వెంకటేశ్వర గ్రీన్ హోమ్స్ కాలనీ వాసులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వెంకటేశ్వర గ్రీన్ హోమ్స్ కాలనీలో లోవోల్టేజ్ సమస్య గురించి చర్చించారు. విద్యుత్ సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరిస్తామని ఏడీఈ తెలిపారు. లో వోల్టేజ్ పరిష్కారానికి అదనంగా 100 కేవీఏ విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో టౌన్ ఏఈ మల్లెల శ్రీనివాసరావు, కాలనీవాసులు ఇమ్మిడి రమేష్, బుడిగం రమణ, నరసింహారావులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ జోలికి వస్తే సహించేది లేదు

విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి.



నల్లగొండ అర్బన్, ఆగస్టు 07, ప్రభాతవార్త : నల్లగొండ పట్టణంలో బిఆర్ఎస్ కార్యాలయం ను కూల్చేస్తాం అని రాష్ట్ర మంత్రి కోటిరెడ్డి వెంకటరెడ్డి పదే పదే అనే మాటలను ఇక ఆపాలని.. పార్టీ ఆఫీసు జోలికి వస్తే సహించేది లేదని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన భూమిలోనే బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నిర్మించినట్లు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ ఆఫీసుకోసం ఏ ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మించలేదనే విషయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గ్రహించాలన్నారు. మీ కాంగ్రెస్ పార్టీకి ఆఫీసు లేకపోతే మీరు కూడా భూమి ప్రభుత్వం నుంచి కేటాయించుకొని నిర్మించుకోండి కానీ ఇతర పార్టీ ఆఫీసుల మీద పడి కూల్చేస్తాం అనే మాటల మాట్లాడడం సరికాదన్నారు. మేము చంద్రబాబు, రేవంత్ రెడ్డి! తొత్తులం కాదని అలాంటి వారికి భయపడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. మేమంతా తెలంగాణ ఉద్యమకారులం టిఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ మా జోలికివచ్చిన, మా పార్టీ ఆఫీస్ జోలికి వచ్చిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. 30 ఏళ్ల మీరు రాజకీయంలో ఉండినల్లగొండలో కనీసం పార్టీ ఆఫీసు నిర్మించుకోలేదని కార్యకర్తలు మొత్తం మీ ఇంటి చుట్టూ తాబేదారులుగా తిరగాలని ఆలోచనతోనే పార్టీ ఆఫీసు నిర్మించకుండా ఉన్నారన్నారు. రేవంత్ రెడ్డి మెప్పు పొందేందుకు బిఆర్ఎస్పార్టీపై మాటల తూటాలు పేల్చుతున్నారని మీరు ఏందో నల్లగొండ ప్రజలతోపాటు రాష్ట్ర ప్రజలకు తెలుసు అన్నారు. ఆర్ఎస్ పార్టీ ఆఫీస్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సైతం ఢిల్లీలో భూమి ఇస్తే అక్కడ ఆఫీసు నిర్మాణం చేశామని చెప్పారు. కానీ రాష్ట్రంలో మీరు ఎందుకు టిఆర్ఎస్పార్టీ ఆఫీసుల మీద పడ్డారు అని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో మీ ప్రభుత్వంల ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ప్రయత్నం చేస్తుందని రానున్న రోజుల్లో ప్రజల నుంచి మీకు బహిష్కరణ తప్పదని హెచ్చరించారు. వ్యక్తిగత కుట్రలు ద్వేషాలకు స్వస్తి చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెర వేర్చాలని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీలతో పాటు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 420 హామీలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ పార్టీ పయనించాలి తప్ప టిఆర్ఎస్ పార్టీపై ఏడవడం సరికాదన్నారు. పదేళ్ల కాలంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఏ పార్టీ ఆఫీసు జోలికి వెళ్లకుండా ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ముందుకువెళ్లిన విషయం దృష్టిలో ఉంచుకోవాలని గుర్తు చేశారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఇప్పటివరకు సంగం మంది రైతులకు కూడా చేయని మీరు రైతు భరోసా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీపై విమర్శలు ఆపి ఇక రాష్ట్ర ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని అది వీడి పార్టీ ఆఫీసును కూల్చాలని టిఆర్ఎస్ పార్టీ వాళ్లపై విమర్శలు చేయాలని ఆలోచిస్తే మాత్రం ప్రజల నుంచిగుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కనగల్ పిఎసిఎస్ చైర్మన్ తోటి శ్రీనివాస్, ఎస్కే లతీఫ్, పోలే వెంకటాద్రి, కర్నాటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

నల్లగొండ అర్బన్, ఆగస్టు 07, ప్రభాతవార్త :



జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బుధవారం చేనేత శాఖ ఆధ్వర్యం లో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్య క్రమంలో ముందుగా 100 మంది చేనేత కార్మికులచే హైదరాబాద్రోడ్లోని కొండా లక్ష్మణ్ బాబుజీ విగ్రహం నుండి వి.టి. కాలనీ వరకు చేనేత ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్లోని ఉదయాదిత్య భవన్లో జాతీయ చేనేత దినోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, చేనేత జోలి శాఖ సహాయ సంచాలకులు ద్వారా, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంజి మురళి, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు పుట్టబత్తిని సత్యనారాయణ, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, ఇతర జిల్లా పద్మశాలి నాయకులు పాల్గొన్నారు. దినోత్సవం విశిష్టతను చేనేత జోలి శాఖలో అమలు జరుగుతున్న వివిధ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యాక్రమాలను వివరించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లాలోని ఉత్తమ చేనేత కళాకారులకు సన్మానం చేశారు.

## ఘనంగా నవగ్రహ విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

నల్లగొండ అర్బన్, ఆగస్టు 07, ప్రభాతవార్త :



నల్లగొండ పట్టణంలోని రామగిరిల గల శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం నందు నవగ్రహ విగ్రహ పున: ప్రతిష్ట కార్యాక్రమంలో భాగంగా మూడవరోజు బుధవారం ప్రాత:కాలం మండపపూజ, యంత్ర స్థాపన, విగ్రహాల ప్రతిష్ఠాపన, మహా పూర్ణాహుతి, కుంభ దర్శనంలను ఘనంగా వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా ముగిసాయి. కార్య క్రమాలు విజయవంతంగా ముగిసాయి. నవగ్రహాలకు హోమం కార్యక్రమాలు నిర్వహించిపూర్ణాహుతితో ప్రతిష్ట కార్యక్రమాన్ని నందిగామ నుండి వచ్చిన ప్రధానార్చకులు దుర్గాకుల సాంబయ్య కుమారులు కుమార్, అవధాని రఘు, అవధాని వీర శిష్యులు 15 మంది మొత్తం 18 మంది బ్రాహ్మణులు వచ్చి జపాలు తపాలు నిర్వహించి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో పదిమంది ప్రతిష్ట దాతలుగా విగ్రహ దాతలుగా జగని వెంకన్న ఉన్నారు. ప్రతిష్ట దాతలు కొలనుపాక రవికుమార్, గురుస్వామి నోముల శ్యాం, అశోక్, బోయపల్లి లక్ష్మణ్గౌడ్, బూరుగుల బాల మల్లయ్య, సోమా కరుణాకర్, దోసపాటి శ్రీనివాస్, తాతా లక్ష్మీనాథ్, కొలనుపాక జగదీష్ కుమార్, కొలనుపాక శేషుకుమార్ మొత్తం పదిమంది ప్రతిష్ట దాతలు ముందకు వచ్చారు. అనంతరం 400 మందికి తీర్థ ప్రసాద వినియోగం అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొలనుపాక రవికుమార్, సెక్రెటరీ బోయపల్లి లక్ష్మణ్ గౌడ్, బండారి వెంకన్న, మేడమ ప్రసాద్, తుపాకీ బిక్షం, కురువెళ్ల వెంటేశ్వర్లు, కలగోని కొండల్, విగ్నేశర రెడ్డి, అలివేణుయాదవ్, గురుస్వాములు నోముల శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మిసహిత వాసవీమాతకు ప్రత్యేక పూజలు

కొండమల్లేపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:



స్థానిక సాగర్ రోడ్డులో గల వాసవీమాత ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా బుధవారం పట్టణానికి చెందిన వాసవి కిట్టిపార్టీ సభ్యురాలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అష్టలక్ష్మిసహిత వాసవీమాతకు విగ్రహాలకు నిర్వహించిన వడిబియ్యం క్రతువు ఆకట్టుకుంది. ఈ కర్యాక్రమంలో ఆలయ పూజారి నాగార్జున, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనంలో పచ్చదనంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి: ఎంపీడీవో రాంరెడ్డి

కొండమల్లేపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:



స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కొండమల్లేపల్లి గ్రామ ప్రత్యేకాధికారి ఎంపీడీవో రాంరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో స్వచ్ఛదనం పచ్చదనం భాగంగా పిచ్చి మొక్కలను, కంప చెట్లను తొలగించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాలు పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణ చేపట్టడానికి స్వచ్ఛదనం కార్యక్రమం చేపట్టిందని, గ్రామాలు పట్టణాల్లో పచ్చదనం వెల్లి విరిసేందు కోసం పచ్చదనం కార్య క్రమంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించే కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సీపీఎస్ రావు, ఈవో దాకు నాయక్, గ్రామ పంచాయతీ అంగన్వాడీ, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

## డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ను వెంటనే ఆమోదించాలి

కొండమల్లేపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ ప్రాంతాలైన దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున కొండమల్లేపల్లి మండలం గన్యానాయక్ తండా గ్రామంలో డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ వెంటనే అమలు చేయాలని ఈనెల 9న నల్లగొండ లో జరుగు సదస్సు జయప్రదం చేయాలని కరపత్రం ఆవిష్క రించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాజెక్టు రిజర్వాయర్ పనులు నిధుల కేటాయింపు విషయంలో నిర్లక్ష్యం చేస్తే ప్రజల నుండి తిరుగుబాటు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు. ఈ సదస్సులో మునుగోడు దేవరకొండ ప్రాంతంలోని రైతులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు ఆర్.సత్యనారాయణచారి,లక్ష్మయ్య,కాశయ్య, పాండు, బలరాం పాల్గొన్నారు.



## అంకిత భావంతో సేవలందించాలి - డిఎంహెచ్ఓ

నార్కట్పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త



అంకిత భావంతో సేవలందించి ఆరోగ్య కరమైన సమాజాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని నల్లగొండ డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ సూచించారు. బుధవారం నార్కట్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిసరాలను పరిశీలించారు.వర్షాకాలం నేపథ్యంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, గ్రామాలలో ప్రజలకు పరిశుభ్రతపై అందరికీ అవగాహన కల్పించాలని అన్నారు.ఆరోగ్య కేంద్రం నిర్వహణపై సంతృప్తిని వ్యక్తం చేసి సిబ్బందిని అభినందించారు.మరిన్ని సేవలందించి ప్రజల ఆరోగ్య సంరక్షణకు కృషి చేయాలని అన్నారు.కార్యక్రమంలో అధికారులు పద్మ, మండల వైద్యాధికారి డా॥శ్రీహరి ఆదిత్య, సిహెచ్ఓ శ్రీరాములు, సూపరవైజర్ మధుసుధన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్నను పరామర్శించిన దైద రవీందర్

చిట్యాల రూరల్, ఆగస్టు 07, ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని తాళ్ళవెల్లంల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు వెంకన్న గౌడ్ గతకొంత కాలంగా అనారోగ్యానికి గురయ్యాడు. ఆపార్టీ రాష్ట్ర నాయకుడు దైద రవీందర్ ఆ గ్రామంలోని వెంకన్న నివాసానికి వెళ్ళి ఆయనను పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం చికత్స నిమిత్తం ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి పామనగుళ్ల అంజయ్య, నాయకులు జోగు చంద్రమౌళి, తానేరు భిక్షం, పాలకూరి అంజయ్య, ఏర్పుల వినోద్, నకిరేకంటి రాజు, సంకోజ్ సాయిచరణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

## వాయినాడ్ బాధితులకు అండగా నిలబడాలి

చిట్యాల,ఆగస్టు 07, ప్రభాతవార్త:



కేరళ రాష్ట్రంలో వాయినాడ్ బాధితులకు అండగా నిలబడాలని ఐద్వా రాష్ట్ర కమిటి సభ్యురాలు జిట్ట సరోజ విజ్ఞప్తి చేశారు. తుఫాను బాధితులకు ఆదుకోవడం కోసం సంఘం ఆధ్వర్యంలో బుధవారం విరాళాలు సేకరించాయి. ఈ కార్యక్రమంలో సంగం మండల నాయకురాలు బొడ్డు లక్ష్మి, జిట్ట రమాదేవి, బొలుగూరి రాధిక, యాదమ్మ, బోడ పద్మ, శిల్ప, ఉమా, మంజుల,ఝాన్సీ, తదితరులున్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తోటి విద్యార్థులు

చిట్యాల, ఆగస్టు 07, ప్రభాతవార్త:

స్థానిక గ్రీన్‌గ్రో పాఠశాలలో చదువుతున్న తోటి విద్యార్థి తల్లి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నది. చికిత్స నిమిత్తం అధిక మొత్తం డబ్బులు ఖర్చవుతుంది. అని తెలిపిన తోటి విద్యార్థులు ఉపాధ్యాయులు సహకారంతో రూ. 44,500 జమచేసి తోటి విద్యార్థి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి తోచిన సహాయం చేయడం వల్ల సేవాభావం పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలా గోవర్ధన్, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**నాగారం 07 ప్రభాతవార్త** తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి మున్సిపాలిటీలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేసిన స్థానిక శాసన సభ్యులు మందుల సామెల్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తొడుసు లింగయ్యలు పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభత్వం కళాశాల ఏర్పాటు విషయంలో ఆమరణ నిరహార దీక్షకు దిగిన నాయకులపై దాడులకు పాల్పడిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ జూనియర్ కళాశాల మంజూరు చేయడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయినన వెంకటబిక్షం, జాజుల వీరయ్య, ఎలమకంటి సోమన్న, ఇంద్రసేనారెడ్డి, నాతి వీరమల్లు, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫండ్ చెక్కుల పంపిణి

మర్రిగూడ,7ఆగష్టు,ప్రభాతవార్త:



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు మంజూరైన మర్రిగూడ మండలం కమ్మగూడెం గ్రామానికి చెందిన పలువురు లబ్దిదారులకు కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కమ్మగూడెం గ్రామానికి చెందిన లక్ష్మమ్మకు 60వేలు,రెడ్డిమాస్ చోరీలు 26,500లు,శోభకు 52 వేలు, మర్నిని వినీతకు 51వేల రూపాయల చెక్కులను ఆ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మాజి సర్పంచ్ నిర్మల లుర్దయ గ్రామశాఖ అధ్యక్షుడు రెడ్డిమాస్ రాజు,సీనియర్ నాయకులు మర్నిం ప్రశాంత్,కొయ్య ఆరోగ్యం,గ్రామ కమిటి సభులు కలిసి లబ్దిదారులకు అందజేశారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత

మర్రిగూడ,7ఆగష్టు,ప్రభాతవార్త:

నారాయణపురం మండలం వాచ్య తండా గ్రామానికి చెందిన వాంకుడోతు శ్రీధర్ అనే వ్యక్తి మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలోని పలువురు రేషన్ లబ్దిదారులనుండి కొనుగోలు చేసిన పిడిఎస్ బియ్యాన్ని బుధవారం టాటా ఏసి వాహనంలో అక్రమంగా తరలిస్తుండగా,పట్టుకుని కేసు నమోదు చేసినట్లు మర్రిగూడ ఎస్ఐ కె.రంగారెడ్డి తెలిపారు.

## మల్లారెడ్డి మృతి పట్ల సంతాపం

నార్కట్‌పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త



జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజి ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి మామయ్య మల్లారెడ్డి అనారోగ్యంతో బుధవారం అకాల మరణం చెందారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య నల్లగొండలోని వారి నివాసంలో మల్లారెడ్డి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో వడ్డే శ్రీనివాస్ రెడ్డి, దామెర ఉదయ్, పల్లె నరేందర్ రెడ్డి, నంద్యాల మధుసూధన్ రెడ్డి, సూర అశోక్, చిక్కుళ్ళ శివ, శ్రీపతి గణేష్ తదితరులు.

## లక్ష్మణ్‌కు నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు

నార్కట్‌పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త



లక్ష్మణ్ మరణం పార్టీకి తీరని లోటని నల్లగొండ మాజి జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి అన్నారు.ఇటీవలి మృతి చెందిన మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు బాసాని లక్ష్మణ్ దశదిన కర్మకు ఆయన హాజరయి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.గ్రామ బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో వారి కుటుంబానికి రూ.70,000/- ఆర్థిక సహాయాన్ని అందించి తామంతా అండగా ఉంటామని భరోసా కల్పించారు.కార్యక్రమంలో వి3 న్యూస్ అధినేత కాచం సత్యనారాయణ, నల్లగొండ గ్రంథాలయ మాజి చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మాజి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజి సర్పంచ్‌లు బద్దం వరలక్ష్మి రాంరెడ్డి, కట్టంగూరు సత్తయ్య గౌడ్, జక్క శ్రీనివాస్, కొమ్ము యాదగిరి, బొడిగె భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు

మునుగోడు,7ఆగష్టు,ప్రభాతవార్త:



మనుగోడు మండల కేంద్రానికి చెందిన మిర్యాల నాగరాజు తండ్రి మిర్యాల వెంకటేశం అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు వాట్సప్ వేదికగా చేసుకొని 28వేల రూపాయలను జమ చేసి బుధవాంర వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వారి స్నేహితులు పెరుమాండ్ల ప్రణయ్ కుమార్,ప్రసాద్, కిరణ్,ఉప్పరబోయిన శివ శంకర్,బొమ్మగాని అనిల్,దోమలపెల్లి సతీషన,చేపూరి శివకుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

...తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన

మునుగోడు,7ఆగష్టు,ప్రభాతవార్త:



అంగన్వాడీల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్వాడీ టీచర్లు తల్లిపాల ప్రాముఖ్యతపై తల్లులకు,గర్భిణీలకు అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని, వాటిలో రోగ నిరోధక శక్తి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో రత్తిపల్లి మాజి సర్పంచ్ మాదగోని రాజేష్‌గౌడ్ పాల్గొని మాట్లాడుతూ తల్లిపాలు శిశువు మానసిక, శారీరక ఎదుగుదలకు ఎంతో దోహదపడతాయని తెలిపారు.శిశువుకు 6 నెలల వరకు తల్లిపాలు పట్టించాలనివాటిలో బిడ్డ ఆర్యోగంగా ఎదగడానికి అన్ని రకాల పోషకాలు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీందర్‌రెడ్డి,అంగన్వాడీ టీచర్ మంగమ్మ, ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, ఆశ వర్కర్ లింగమ్మ,ఫీల్డ్ అసిస్టెంట్ సుదర్శన్,తల్లుల కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజి జడ్పీ చైర్మన్

**నార్కట్‌పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త** ఇటీవలి అనారోగ్యంతో అకాల మరణం చెందిన మండలంలోని నక్కలపల్లి అవాస గ్రామమైన పెద్దబాయిగూడెంకు చెందిన గండికోట వెంకన్న కుటుంబ సభ్యులను నల్లగొండ మాజి జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి బుధవారం పరామర్శించి వెంకన్న మృతి పట్ల సంతాపం తెలిపి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో మాజి సర్పంచ్ నరసింహ, మాజి ఉపసర్పంచ్ శ్రీపతి సైదులు, నాయకులు భాషపాక రవి, గద్దపాటి సైదులు, గుత్తా కరుణాకర్ రెడ్డి, సత్తయ్య గౌడ్, సింగారపు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను వెంటనే ఆమోదించాలి

## : సిపిఐ(ఎం)

*చిట్యాల రూరల్, ఆగస్టు 07, ప్రభాతవార్త:*

డిండి ఎత్తిపోతల పథకం వివరణాత్మక ప్రాజెక్టు నివేదికలు (డిపిఆర్) వెంటనే ఆమోదించి, పనులను పూర్తి చేయాలని ఈనెల 9న సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో నల్లగొండలో నిర్వహించ తలపెట్టిన సదస్సును జయప్రదం చేయాలని ఆపార్టీ చిట్యాల రూరల్ మండల కార్యదర్శి అర్రూరి శ్రీనివాసు, మండల కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి అన్నారు. మండలంలోని పేరేపల్లి, బొంగోనిచెర్వు, పిట్టంపల్లి గ్రామాలలో సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయాగ్రామాల్లోని రైతులను కలిసి సదస్సును విజయవంతం చేయాలని కరపత్రాలు అందజేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను ఆమోదించి, పనులు పూర్తి చేయడం వల్ల శివన్నగూడెం ప్రాజెక్టు ద్వారా మండలంలోని బొంగోనిచెర్వు, పేరేపల్లి, పిట్టంపల్లి, చిన్నకాపర్తి, పెద్దకాపర్తి, ఉరుమడ్ల, నేరడ, వెంకటాపురం, గ్రామాల్లోని 21,284 ఎకరాల భూమికి 16,730 ఎకరాలకు సాగునీటిని ఈ ప్రాజెక్టు ద్వారా అందిచవచ్చని వివరించారు. ఈ ప్రాంతంలో సాగునీరు లేకపోవడం వల్ల ఎక్కువ శాతం బీడు భూములుగా మారడంతో కూలీలకు సరిపడా ఉపాధి దొరకపోవడంతో



ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రాజెక్టులపై దృష్టి సారించి నిధులు కేటాయించి వెంటనే పనులను పూర్తయ్యేలా చర్యలు తీసుకొని రైతాంగానికి సాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటి సభ్యులు మెట్టు నరసింహ, అంతటి యాదయ్య, అంతటి నర్సింహ, నల్ల బుచ్చిరెడ్డి, సామ సత్తిరెడ్డి, ఎర్ర మురళీధర్, బొల్లోజు రాజు, కొలను ప్రకాష్, బాతరాజు ఇస్తారి, మైళ్ళ యాదయ్య, గోపాల్‌రెడ్డి, మెట్టు చంద్రయ్య, అర్రూరి శంకరయ్య, మేడి లక్ష్మయ్య, అంతటి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి

*చిట్యాల రూరల్, ఆగస్టు 07, ప్రభాతవార్త:*



కాలుష్యం వెదజల్లే రసాయన పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామంలో స్వచ్చదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ప్రభుత్వ కార్యదర్శి సురేంద్ర మోహన్, జిల్లా అధనపు కలెక్టర్ పూర్ణచందర్‌రావులకు రైతు సంఘం చిట్యాల మండల అధ్యక్షులు లడే రాములు అధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని ఆరెగూడెం, పెద్దకాపర్తి, పిట్టంపల్లి గ్రామాల పరిధిలో నెలకొల్పిన దశమి, శ్రీలక్ష్మి, డిఎన్ఎస్‌తో పాటు పలు పరిశ్రమలు విడుదల చేసే రసాయనాలతో వాతావరణం కాలుష్యం చేయడంతో ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నివారణ చర్యలు చేపట్టాలని పలుమార్లు చెప్పినా సంబంధిత పరిశ్రమల యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. వెంటనే స్పందించి ఆయా పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో రాజకీయాలకు అతీతంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందన్నారు. ఈ కార క్రమంలో గ్రామ అఖిలపక్ష నాయకులు నంద్యాల శ్రీను, రాచమళ్ళ జానయ్య, నాగంపల్లి శ్యాం, నాగంపల్లికిశోర్ కుమార్, మురాల లింగస్వామి, కొలను లింగారెడ్డి, దొడ్డి నర్సింహ, వినయ్, నర్సింహచారి పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛదనం పచ్చదనం

## ఎంపిడివో ఎస్పి జయలక్ష్మి

*చిట్యాల రూరల్, ఆగస్టు 07, ప్రభాతవార్త:*

గ్రామాలు, పట్టణాల స్వచ్ఛతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములై శ్రమదానం నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిడివో ఎస్పి జయలక్ష్మి అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మూడో రోజు చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో వనమహోత్సవం సందర్భంగా ఎంపివో సత్యనారాయణతో కలిసి ఆమె బుధవారం మొక్కలు నాటారు. ప్లాస్టిక్ కవర్లపై నిషేదం విధించారు. అంటు వ్యాధులు ప్రబల కుండా పరిసరాల పరిశుభ్రతపై తీసుకోవాలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సిద్ది



వీరసోమయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు ఝాన్సీ, బ్రహ్మాచారి, వైద్యురాలు మాధవి, హెచ్ఎంలు వెంకటరెడ్డి, మాధవరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్స్ మర్రి రమేష్, బెలిజ అరుణ్, గ్రామస్తులు చెరుకు సైదులు, జనార్ధన్, శ్రీను, గోపాల్, శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# కనకదుర్గ దేవాలయం హుండీ ఆదాయం రూ.61వేలు

*చిట్యాల,ఆగస్టు 07, ప్రభాతవార్త:*



స్థానిక కనకదుర్గ దేవాలయం హుండీ లెక్కింపు బుధవారం చేపట్టారు. దేవాలయం హుండీ ఆదాయం తొమ్మిది నెలలకు గాను రూ. 61వేల 442లు వచ్చినట్లు ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి తెలిపారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, పాలకమండలి సభ్యులు బుద్ద విమల కృష్ణమూర్తి, గంజి వెంకటేశ్వర్లు, పోలీస్ రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

# కరపత్రం ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల,ఆగస్టు 07, ప్రభాతవార్త:** స్థానిక కనకదుర్గ దేవాలయంలో ప్రతి శ్రావణమాసంలో సామూహిక వరలక్ష్మి వ్రత మహోత్సవానికి సంబంధించిన కరపత్రాన్ని బుధవారం ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు ఆవిష్కరించారు. ఈనెల 16న సామూహిక వరలక్ష్మి వ్రతాలను భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ తెలిపారు. శ్రావణమాసంలోని ప్రతి శుక్రవారం అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డికి కరపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు బుద్ద విమల కృష్ణమూర్తి, గంజి వెంకటేశం, అంబటి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# యువత స్వయం ఉపాధితో ముందుకు సాగాలి-వేముల

*నార్కట్‌పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త*



యువత స్వయం ఉపాధితో ముందుకు సాగి ఆర్థిక అభివృద్ధిని సాధించాలని నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బస్టాండ్ ఎదురుగా భీమ్ సెల్ పాయింట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సెల్ పాయింట్ నిర్వాహకుడు భీముడు వినియోగదారులకు మంచి సేవలను అందించి అందరి మన్ననలను పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, నాయకులు సట్టు సత్తయ్య, పుల్లెంల అచ్చాలు గౌడ్, మాజి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, రాధారపు బిక్షపతి విజయలక్ష్మి, జెరిపోతుల భరత్, జాల సైదులు, వారాల రమేశ్, ప్రజ్ఞాపురం సత్యరానాయణ, కొమ్మనబోయిన మల్లేష్, గడ్డం పశుపతి తదితరులు నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# స్నేహమేరా జీవితం అన్న పదానికి నిర్వచనంగా ప్రస్తుత హైకోర్టు న్యాయమూర్తి ఇ.వి.వేణుగోపాల్

*నార్కట్‌పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త*



చిన్ననాటి స్నేహాన్ని మర్చిపోకుండా కలిసి చదువుకున్న జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ నాటి స్నేహితుడు నార్కట్‌పల్లికి చెందిన రైస్ మిల్లు వ్యాపారి దోసపాటి రఘు కుమార్తె వివాహానిశ్చయ కార్యక్రమానికి హాజరయి కాబోయే వధూవరులను ఆశీర్వదించి స్నేహానికి నిలువెత్తు నిర్వచనంగా నిలిచారు మన హైకోర్టు న్యాయమూర్తి. అందుకే కాబోలు నాటి ప్రధానమంత్రి పి.వి.నర్సింహ్మారావు , నేటి ప్రధాని నరేంద్రమోడీ, ఈ మధ్య కాలంలోనే ఉద్యోగ విరమణ పొందిన సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి ఎల్.వి.రమణ మాదిరిగానే ఎంత ఎదిగినా స్నేహితులకు చక్కటి గుర్తింపు నివ్వడం నార్కట్‌పల్లి పట్టణ ప్రజలను అశ్చర్య పరిచింది, అంతేకాదు దోసపాటి రఘు కుటుంబీకులను సంతోషపరిచింది. అక్కడికి వచ్చిన రఘు కుటుంబ సభ్యులతో ఆయన సంతోషంగా కలిసి అందరినీ ఆనందింపచేశారు. అందుకే నాటి కాలం నుండి నేటి కాలం వరకు స్నేహానికి అవధుల్లేవన్న మాట నిజం చేస్తూ ఇతర స్నేహితులకు, స్నేహానికి మంచి గుర్తింపును అందించారు. హైకోర్టు న్యాయమూర్తి రాకతో ప్రోటోకాల్ పాటిస్తూ స్థానిక అధికారులు, పోలీసులు ఆయనకు స్వాగతం పలికారు. ఉన్నత పదవిలో ఉన్నప్పటికీ నిగర్విగా, నమ్రతతో అటు అదికారులను ఇటు స్నేహితుని కుటుంబ సభ్యులతో గడపడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఎంత ఎదిఇనా ఒదిగి ఉండాలనే చక్కని ఉదాహరణను ప్రజలకు అందించారని పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# మునుగోడు నియోజకవర్గ అభివృద్ధియే లక్ష్యం

**పలు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు**

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి**

**రోడ్లు,డ్రైనేజి పనుల్లో నాణ్యత పాటించాలి**

**ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రాముఖ్యత**

**నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం**

**పచ్చదనం పెంపు ప్రతి ఒక్కరి బాధ్యత**

**చెట్లను నాటి సంరక్షించాలి: ఎమ్మెల్యే**

*మర్రిగూడ, 7ఆగష్టు, ప్రభాతవార్త:*

మునుగోడు నియోజకవర్గ అభివృద్ధియే తన లక్ష్యంఅని,రోడ్లు ,డ్రైనేజి విషయంలో రాజీ పడవద్దని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నాయ



కులు, అధికారులకు సూచించారు.మర్రిగూడ మండలం తిరుగండ్ల పల్లి గ్రామంలో 3.2 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కెవి సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు.శివన్నగూడెంలో శివన్నగూడెంనుండి నామాపురం వరకు 5 కోట్ల 17 లక్షల వ్యయంతో బిటి రోడ్డు పుననిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.శివన్న గూడెం గ్రామంలో ఇదే గ్రామానికి చెందిన రాపోలు యాదగిరి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నిర్మించిన నూతన అంగన్వాడీ భవనాన్ని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. శివన్నగూడెం అంతంపేట వెళ్లే మార్గంలో శివన్నగూడెం శివారులో వాగుపై 91లక్షల వ్యయంతో హైలెవెల్





వంతెన పనులకు శంకుస్థాపన చేశారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే నాంపల్లి మండల కేంద్రంలో డ్రైనేజిలోని మురునీటిని తీశారు. చండూరు మండలం బంగారిగడ్డనుండి నాంపల్లి మండల కేంద్రం వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనుల నాణ్యతలో రాజీ పడవద్దని కాంట్రాక్టర్‌కు,స్థానిక నాయకులకు సూచించారు.అనంతరం నాంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్య తగా మొక్కలు నాటాలని,వాటిని సంరక్షించాలన్నారు. స్వచ్ఛదనం, పరిశుభ్రతను ప్రతి రోజు పాటించాలని అన్నారు.పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు.విద్య,వైద్యంపై ప్రభు త్వం ప్రత్యేక శ్రద్ధవహిస్తుందని అన్నారు.నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు.అనంతరం లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు.నాంపల్లి మండల కేంద్రంలో గద్దర్ ప్రథమ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో , నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్‌రావు,కల్లెం జైపాల్‌రెడ్డి,మాజి జెడ్పీటిసి సురేందర్‌రెడ్డి. మర్రిగూడ మాజి ఎంపిపి గండికోట రాజమణి హరికృష్ణ,మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్,మెండు దీపికారెడ్డి,ట్రాన్స్‌కో జిల్లా అధికారి ఎస్సీ చంద్రమోహన్, డీఈ విద్యాసాగర్,నాంపల్లి ఎడి సాగర్‌రెడ్డి, మర్రిగూడ, నాంపల్లి ఏఈలు రాజేష్,శివప్రసాద్‌రెడ్డిరాపో యాదగిరి, శంకర్, జంగయ్య, కొడాలి వెంకట్‌రెడ్డి,అల్వాల్‌రెడ్డి, వెంకటంపేట బాలయ్య, రవి,మాస చంద్రశేఖర్,సత్తిరెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజి సర్పంచ్ నగేష్, మాజి జెడ్పీటిసి మేతరి యాదయ్య,చిట్యాల యాదగిరిరెడ్డి, రంగారెడ్డి,రేణుక వెంకన్నగౌడ్,నరసింహ, శ్రీనివాస్,వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ఘరానా మోసం

*మొదటి పేజి తరువాయి*

వారు రూ.5కోట్లు అప్పు ఇచ్చేందుకు ఒప్పుకున్నారు. సమీర్‌ని నమ్మించేందుకు ముందస్తుగా జూలై 31న రూ.90లక్షల నగదుఇచ్చి అతని వద్ద నుండి బ్యాంక్ చెక్కులు, ప్రామిసరీ నోట్లు, ఇంటి కాగితాలు తీసుకున్నారు. మిగతా సొమ్ము అప్పిచ్చిన గణేష్, మల్లిఖార్జున్‌లను సంప్రదించగా వారు మొదటగా తామిచ్చిన 90లక్షలకు రూ.60లక్షల వడ్డీ తీసుకొని మిర్యాలగూడ రమ్మని సూచించారు. దీంతో రియల్టర్ సమీర్ తన వ్యాపార భాగస్వాములతో కలిసి రూ.కోటిన్నర నగదు తీసుకొని ఈనెల 5న మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్‌లో ఉన్న వీరన్న ఇంటికి వచ్చారు. అప్పటికేపథకం ప్రకారం వీరన్న ఇంటి వద్దకు వచ్చిన గణేష్, మల్లిఖార్జున్ అతని సన్నిహితులు విజయ్, రాజు, గంగమ్మ, అనుపమ, వెంకటమ్మ, వీరమ్మలు తాము వడ్డీగా ఇచ్చిన రూ.90లక్షల నగ దును సమీర్ నుంచి తీసుకొని చెక్కులు, ప్రాంసరీ నోట్లు, ఇంటి కాగితాలు తిరిగి ఇచ్చారు. అతర్వాతసమీర్ అతని స్నేహితులు తమకు అప్పుగా ఇస్తానన్న రూ.5కోట్ల గురించి అడగగా..వడ్డీ రూపంలో ఇస్తానన్న రూ.60లక్షలు చూపించమని కోరారు.రూ.60లక్షల నగదు సంచిని చూపుతుండగా హఠాత్తుగా నిందితులు కండేల గణేష్, మల్లిఖార్జున్, విజయ్, రాజులు మిగతా వారితో కలిసి దాడి చేసికొట్టి వారి వద్దనున్న 60లక్షల బ్యాగు దోచుకొని పారిపోయారు. తేరుకున్న సమీర్ అతని స్నేహి తులు వెంబడించగా గంగమ్మ, అనుపమ, వీరమ్మ, వెంకటమ్మలు వారిపై రాళ్లతో దాడి చేశారు. బాధితుల ఫిర్యాదు



మేరకు డిఎస్‌పి రాజశేఖర్ రాజు, సిఐలు సుధాకర్, నాగార్జునలతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయగాకండెల అనుపమ, కండెల వీరమ్మ, కండెల వెంకటమ్మలు పట్టుబడ్డారు. వారి వద్ద నుండి 60లక్షల నగదు, ఒక కౌంటింగ్ మిషన్, రెండు సెల్‌ఫోన్లుస్వాధీనం చేసుకున్నారు. మరో అరుగురు నింధితులు కండెల గణేష్ అలియాస్ ప్రవీణ్, మల్లిఖార్జున్, విజయ్, రాజు, వీరన్న, గంగమ్మలు పరారిలోఉన్నట్లు ఎస్‌పి పేర్కొ న్నారు. శ్రీకాంత్ వివరాలు తెలియాల్సి ఉందని, నిందితులపై రాచకొండ కమిషనరేట్ పరిధిలో గతంలో కేసులు నమోదు అయ్యాయని, 24గంటల్లో నిందితులను గుర్తించి వారి వద్ద నుంచి రూ.60లక్షల నగదు రికవరీ చేసిన సిఐలు సుధాకర్, నాగార్జున, ఎస్‌ఐలు శేఖర్, నరేష్ కుమార్, పోలీసులను ఎస్‌పి, డిఎస్‌పి రాజశేఖర్‌రాజులు అభినందించారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి ఆగష్టు 7 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చ కులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధ వారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరిం చారు. ఈ కార్యక్రమం లో ఆలయ అను వంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్ కుమార్, కార్యనిర్వహణ



అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచా ర్యులు, బదరీ నారాయణ చార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రావణ మాసంలో వివాహములకు ముఖ్య శుభ ముహూర్తములు

**- తదుపరి అక్టోబర్ 3వ తేది తర్వాతనే**

**- వేదపండితులు కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ**

*మేళ్లచెరువు ఆగష్టు 7 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్లచెరువులో బుధ వారం జరిగిన వేద పండితుల సమా వేశంలో శ్రీఇష్టకామేశ్వరి సమేత స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ప్రధాన అర్చకులు, వేద పండితులు కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ మాట్లాడుతూ శ్రావణ మాసంలో 8, 9, 10, 11, 15, 17, 18, 22, 23, 24, 28 తేదీలలో వివాహములకు చాలా మంచి ముఖ్యమైన శుభ ముహు ర్తాలు ఉన్నాయని వివరించారు. తదుపరి అక్టోబర్ 3వ తేది తర్వాతనే వివాహ శుభ ముహుర్తాలు ఉన్నాయని తెలిపారు.ఈ కార్య క్రమాలలో పలువురు వేద పండితులు పాల్గొన్నారు.

## ఘనంగా 10వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

*నేరేడుచర్ల ఆగష్టు 7 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండల పద్మశాలీ సంఘం అధ్యక్షుడు పిల్లలమర్రి పుల్లారావు అధ్యక్షతన 10వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద చేనేత మగ్గం చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ నియోజక వర్గ అధ్యక్షుడు గుర్రం మార్కండేయ, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు ముశం నరసింహ, చెరుకుపల్లి నర్సింహ, మండల ఉపాధ్యక్షులు నక్క గిరి, మండల కమిటి సభ్యులు నక్క శ్రీను, కొంగర శ్రీను, గూడూరు చంద్రం, చిట్టిపోలు యాదగిరి, సిలివేరు సోమశేఖర్, ఏలె శివ, రెబ్బ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వివాహా నిశ్చితార్ద కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. అగష్టు 7:*

తిరుమలగిరి(సాగర్) మండలం తెట్టెకుంట గ్రామానికి చెందిన సీనియర్



పాత్రి కేయులు గజ్జెల జనార్దన్‌రెడ్డి కుమారుడి వివాహా నిశ్చితార్థంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి బుధవారం పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి నూతన వదూవరులను అశీర్వదించారు. అయన వెంట హాలియా మాజీ మార్కెట్ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి, గుర్రంపోడు మండల మాజీ బీఅర్ఎస్ పార్టీ అద్యక్షులు గజ్జెల చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు విల్ చైర్స్ పంపిణీ

*ప్రభాతవార్త, సూర్యాపేట:*

సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాలోని క్రిపుల్డ్ దివ్యాంగులకు తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ ఆధ్వర్యంలో బ్రింగ్ ఎ స్మైల్ ఫౌండేషన్ సహాయంతో 28 వీల్ చైర్స్ పంపిణీ చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్, తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేష్ ముఖ్యఅతిధిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివ్యాంగులు వీల్ చైర్స్ లేక నడవ లేని స్థితిలో ఉన్న వారికీ చాలా సహాయంగా ఉపయోగపడే వీల్ చైర్స్‌ని అందించడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, టీ-ఎస్ఐజీ డైరెక్టర్ అర్చన సురేష్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే.నరసింహ రావు, ఏవో సుదర్శన్ రెడ్డి, కార్యాలయ సిబ్బందిపాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై అరకొర వెలుగులే

## - వీధి దీపాల నిర్వహణ అధ్వానం

## - స్థానికులకు తప్పని అవస్థలు

*చిట్యాల రూరల్, ఆగస్టు 07, ప్రభాతవార్త:*

పేరు గొప్ప.... ఊరు దిబ్బ అన్న చందంగా హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి 65పై ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల పరిస్థితి ఉంది. మండలంలోని నాలుగు వరుసల జాతీయ రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్డులో అదేవిధంగా జాతీయ రహదారిపై రూ. లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు సగానికిపైగా వెలుగకపోవడంతో రాత్రివేళలో పాదాచారులు,వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, వెలిమినేడు, పెద్దకాపర్తి గ్రామాల్లో జాతీయ రహదారిపై ఆయా గ్రామాల ప్రజలు వెళ్ళేందుకు పబ్లిక్ అండర్ పాస్ బ్రిడ్జిలు నిర్మించారు. అండర్ పాస్ బ్రిడ్జి లోపల అమర్చిన విద్యుత్ దీపాలు కొన్ని నెలలుగా వెలగకపోవడంతో అవి నిరుపయోగంగా ఉంటున్నాయి. దీంతో రాత్రివేళ బ్రిడ్జిలలో చీకటిగా ఉంటోంది. ఆ బ్రిడ్జిల గుండా వెళ్ళే సమయంలో వెలుతురు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు చోదకులు, మహిళలు, ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.



### దీపాలు వెలిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

**చెరుకు స్వామి గౌడ్, గుండ్రాంపల్లి**



జాతీయ రహదారి మధ్య, ఇరువైపులా సర్వీస్ రోడ్లలో, పబ్లిక్ అండర్ పాస్ వంతెనలో ఏర్పాటు చేసిన దీపాలు సుమారుగా నెలలుగా సగానికి పైగా వెల గడం లేదు. దీంతో రోడ్డు సరిగా కనపడక వృద్దులు, వాహన చోదకులు మహిళలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. వెంటనే సంబంధిత అధి కారులు దృష్టి సారించి దీపాలకు మరమ్మతులు చేయించి వెలిగేలా చర్యలు తీసుకోవాలి.

# పచ్చదనం- పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి: ఎమ్మెల్యే

*మిర్యాలగూడ, అగస్టు 7 ప్రభాతవార్త*

పచ్చదనం, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్అర్) అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో నిర్వ హిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లా డారు. ఈ సందర్భంగా గ్రామంలో విరివిగా మొక్కలు పెంచడంతో పాటు పారిశుద్ధ్యపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం పాఠ శాలను సందర్శించి మద్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ పాటించా లన్నారు. చిన్న పిల్లలకు చుక్కలు వేశారు. గర్భిణీలు,బాలింతలకు అంది స్తున్న వైద్య సహాయంపై ఎఎన్ఎం, అశావర్కర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దీరావత్ స్కైలాబ్‌నాయక్, మండల ప్రత్యేకాధికారి శంకర్‌రావు, ఎంపిడిఓ శేషగిరిశర్మ, ఎంపిఓ రమేష్,



ఎపిఓ కళావతి, పంచాయతీ కార్యదర్శి పాక రాజశేఖర్ యాదవ్, తాజా మాజీ సర్పంచ్ నూకపంగ విక్టోరియాశ్రీనివాస్,ఎపిఓ కృష్ణమూర్తి, టిఎ శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు, అశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# శుభ ముహూర్తాలకు వేళాయె

*మొదటి పేజి తరువాయి*

కార్యాలకు శ్రీకారం చుట్టారు. శుభకార్యాలు జరిగే ఇళ్లలో సందడి నెలకొంది. ఆకర్షణీయంగా ఇళ్లను అలంకరించారు. ఈనెల 8,9,10,11,15,17,18,22,23,24,28 తేదీలలో శుభ ముహూర్తాలు ఉన్నాయి. దీంతో శుభ కార్యక్రమాలు చేసుకునేవారు. ముహూర్తాలను నిర్ణయించు కుంటున్నారు. కొద్ది రోజులుగా పనులు లేక ఖాళీగా ఉన్న పురో హితులు శుభ కార్యక్రమాలను నిర్ణయించడంలో బిజీ అయ్యారు. మంచి రోజులను చెప్తూ శుభ కార్యక్రమాలను ఏ సమంలో ఏ రోజు జరుపు కుపోవాలో నిర్ణయిస్తున్నారు. ఫంక్షన్ హాల్స్‌ను బుక్ చేసుకుంటున్నారు. శ్రావణమాసం ఈనెల ఐదున ప్రారంభం కావడంతో నాటి నుండే కళ్యాణ మండపాలను, ఫంక్షన్ హాల్స్‌లను బుక్ చేసుకోవడంలో నిమగ్నమయ్యారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఫంక్షన్ హాల్స్ ముందస్తుగానే బుక్ చేసుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాల్లో ఆయా గ్రామాల్లో శుభ కార్యక్రమాల సందడి ప్రారంభమైంది. బంగారు నగల కొనుగోలు జరుగుతుంది. దీంతో జువెలరీ దుకాణాలు కొనుగోలుదారులతో నిండి పోతున్నాయి. వస్త్ర దుకాణాలు సైతం దుస్తులను కొనుగోలు చేసుకునే వారితో దర్శనమిస్తున్నాయి. ఖర్చుకు వెనకాడకుండా శుభ కార్యక్రమాలు నిరవ్హఇంచేలా చర్యలు తీసుకుంటున్నారు. బంధువులు, స్నేహితుల రాకతో ఇళ్లలో సందడి నెలకొంది. శుభ కార్యక్రమాల సందర్భంగా ఎంతోకాలంగా కలుసుకోలేని వారు ఈ సందర్భంగా కలుసుకొని యోగ క్షేమాలను తెలుసుకుంటున్నారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా ఒక దగ్గర చేరి సంతోషాన్ని పంచుకుంటున్నారు. వర్షాలు కురుస్తున్నప్పటికీ కార్యక్రమాల నిర్వహణ మాత్రం ఆగడం లేదు. మంచి రోజులు గడిచిపోతే తర్వాత ఇబ్బందులు తలెత్తుతాయని మంచి రోజుల్లోనే అనుకున్న శుభ కార్యక్రమాలను పూర్తిచేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. శ్రావణమాసము మంచిది కావడంతో ఎంత మాత్రమూ జాప్యము చేయకుండా శుభ కార్య క్రమాల నిర్వహణ పనుల్లో నిమగ్నమయ్యారు. కార్తీక మాసంలో వివాహాలు జరిపించేందు కుగాను శ్రావణమాసంలో ఎంగేజ్మెంట్లు చేసుకుంటున్నారు. కొంతమంది శ్రావణమాసంలోనే వివాహాలు జరిపేందుకు సిద్ధమయ్యారు. నూతన ఇళ్ల నిర్మాణము, గృహప్రవేశాలు, ఎంగేజ్మెంట్లు, తదితర శుభ కార్యక్రమాలు రూపొందుకున్నాయి. కొద్దిరోజులుగా ఆదాయం లేక ఇబ్బందులు ఎదుర్కొన్న పురోహితులు శుభ కార్యక్రమాల ప్రారంభంతో ఆదాయ వనరులు చేకూరుతాయి.

# ఆధ్యాత్మిక చింతన అవసరం

## గనులు, భూగర్భ శాఖ ప్రభుత్వ కార్యదర్శి కడవేరు సురేంద్రమోహన్

*చిట్యాలరూరల్, ఆగస్టు 7, ప్రభాతవార్త*

అధ్యాత్మికతను కలిగి ఉండటం వల్ల సమాజంలో గౌరవం పెరుగుతుందని, అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని స్వచ్ఛదనం -పచ్చదనం నోడల్ అధికారి, గనులు, భూగర్భ శాఖ ప్రభుత్వ కార్యదర్శి కడవేరు సురేంద్రమోహన్ అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు శివారులో జాతీయ రహదారిపక్కన గల శ్రీఆంజనేయస్వామిని ఆయన బుధవారం దర్శించుకున్నారు. అర్చకుడు వల్లూరి నిఖిల్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీర్వచనాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ సిబ్బంది నర్సిరెడ్డి, మల్లారెడ్డి, మహంకాళి వేమన, రమేష్, వివేకానంద ఉన్నారు.



# నాగార్జునసాగర్ నీటి సమాచారం

*నాగార్జునసాగర్ 07 ప్రభాతవార్త*

సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడగులు, ప్రస్తుత నీటిమట్టం 584.50 అడుగులు, పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టిఎంసిలు, ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 295.9925 టిఎంసిలు, కుడి కాలువ 6873 క్యూసెక్కులు, ఎడమ కాలువ 8193 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా నీటి విడుదల 29029 క్యూసెక్కులు, క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల 2,49,732 క్యూసెక్కులు, ఎస్ఎల్బీసి ద్వారా నీటి విడుదల 1800 క్యూసెక్కులు , ఇన్ ఫ్లో 2,95,627 క్యూసెక్కులు ఔట్ ఫ్లో 2,95,627 క్యూసెక్కులు

# సత్యాగ్రహ దీక్షపోస్టర్ ఆవిష్కరణ

*నల్లగొండ అర్బన్, ఆగస్టు 07, ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని, ఆగస్టు 10వ తేదీన హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన బీసీల సత్యాగ్రహ దీక్ష పోస్టర్‌ను బుధవారం పట్టణంలోని మండల్ విగ్రహం ఎదుట ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంబీసీ రాష్ట్ర చైర్మన్ కొండూరు సత్యనారాయణ, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు లొడంగి గోవర్ధన్ యాదవ్, బిసి సంక్షేస సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మినారాయణ బార్అసోసియేషన్ కార్యదర్శి లింగం గౌడ్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం ఒంటెద్దు పోకడతో స్థానిక సంస్థల ఎన్నికలకు సమగ్ర కుల గణన చేయకుండా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో పేర్కొన్న విధంగా బిసిలకు 42% వాటా కల్పించకుండా ఎన్నికలు నిర్వహించే విధంగా తన కార్యాచణను ప్రారంభించినట్టు వారు తెలిపారు. అదేవిధంగా బీసీలకు ఐదు సంవత్సరాలుకు గాను లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ను కేటాయించకుండా స్థానిక ఎన్నికలకు వెళ్లాలని అనుకుంటున్నట్టు తెలియ వచ్చిన సందర్భంలో బీసీ సంఘాలనీన ఒక తాటిపకొచ్చి బిసి ల సత్యాత్రహ దీక్షను ప్రకటించాయని ఈ బీసీల సత్యాగ్రహ దీక్ష ఆగస్టు 10 శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్నా చౌక్ ఇందిరాపార్క్ హైదరాబాద్ వద్ద నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ దర్నా కార్యాక్రమంలో సమస్త బీసీ సమాజం మేల్కొనేలా తమ నిరసనను తెలియజేయాలని పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో యాదవ రాజ్యాధికార సమితి అధ్యక్షులు చల్లా కోటేష్ యాదవ్, టిఆర్ఎస్వీ ప్రధాన కార్యదర్శి, బొమ్మరబోయిన నాగార్జున, బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యాక్షులు మూనాస ప్రసన్నకుమార్, విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం రమేష్ యాదవ్, నోముల శంకర్ సదానంద్, శంకర్, దుర్గ, పగిళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు

**...బుచ్చిబాబు**

*పెన్‌పహాడ్,7ఆగస్టు,ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పోస్టల్ పథకాలతోనే ప్రజలందరికీ ఎంతో మేలు జరుగుతుందని సూర్యాపేట ఈస్ట్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ ఎం.బుచ్చిబాబు అన్నారు.బుధవారం మండలకేంద్రంలోని బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లో డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అన్నింటిని తపాలశాఖ ద్వారా మారుమూల గ్రామాల ప్రజలకు అంది స్తున్నామని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా పలురకాల సేవలను వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపివోలు అప్పయ్య, ఆంజనేయులు, బిపిఎంలు కోటేశ్వర్‌రావు,సాంబయ్య,భరత్,వంశి,చందన, చేతన,సత్యవతి, రీతుశ్రీ,గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయి పర్యటనలతో సమస్యల పరిష్కారానికి కృషి

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, అగస్టు 7 (ప్రభాతవార్త)*



మిర్యాలగూడ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు, ఉద్యోగులకు అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయి పర్యటనలతో వారి సమస్యలు తెలుసుకుంటూ ఆయా వర్గాల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్)అన్నారు. బుధవారం (టిఎస్‌సిపిఎస్ఈయు) సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్ అధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను పటిష్టపరిచే లక్ష్యంతో ఉపాధ్యాయులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించిపేదలకు ప్రభుత్వ విద్య అందించడంతో పాటు, యువత డ్రగ్స్ బారిన పడకుండా డ్రగ్స్ కంట్రోల్ టీమ్‌లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూఅద్దంకి-నార్కట్‌పల్లి ప్రధాన రహదారిపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరిశుభ్రమైన మన మిర్యాలగూడ కార్యక్రమంలో మున్సిపాలిటీలోని పలు వార్డులను సందర్శించి పారిశుద్ధ్య సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూపారిశుద్ధ్య కార్మికులతో సహపంక్తి భక్షణం చేసి వారి సమస్యలను తెలుసుకుంటూ వారు మెరుగైన సేవలను అందించేలా కృషి చేశాన్నారు. ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మహిళా కన్వీనర్ వల్లపుదాసు భూలక్ష్మి, అరుణ, తోట యోగేందర్, చంద్రశేఖర్, సతీష్‌కుమార్, నాగయ్య, రమాదేవి, స్వర్ణలత, మౌనిక, అచలీ, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.





# ఎస్సీ డిక్లరేషన్ అమలు చేయాలి

## రాష్ట్ర అధికారప్రతినిధి ఎడ్ల రమేష్

*మిర్యాలగూడ, అగస్టు 7 (ప్రభాతవార్త)*



టిపిసిసి అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి 2023లో ప్రకటించిన ఎస్సీ డిక్లరేషన్‌ని అమలు చేయాలని బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి ఎడ్ల రమేష్‌డిమాండ్‌చేశారు. ఈ మేరకు బుధవారం మిర్యాలగూడ డిప్యూటీ తహశీల్దార్ రామకృష్ణారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూదళిత కుటుంబాలకు 12లక్షల ఆర్థికసాయం, ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, అసైన్డ్ భూములకు పట్టాలు, ఎస్సీ కార్పొరేషన్‌కు సరిపడా నిధులుకేటాయించాలన్నారు. సంక్షేమ హాస్టళ్లకు సరిపడా నిధులిచ్చి ఫీజు బకాయిలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంద శివ, సైదులు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన నృత్య కళాప్రదర్శనలు

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్టు 7 (ప్రభాతవార్త)*



రాష్ట్ర రాజధాని హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహిస్తున్న ప్రజా నాట్యమండలి ప్రజా కళోత్సవాల జాతర కార్యక్రమంలో భాగంగా హుజూర్‌నగర్ సీనియర్ కళాకారులు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు, రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దొంతగాని సత్యనారాయణ కళాబృందం ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ముఖ్యంగా కళాకారులు ప్రదర్శించిన బోనాల జాతర నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో పాటు ఆహుతుల నుంచి హర్షధ్వానాలతో, చప్పట్లతో అందరి మన్ననలను పొందింది. ఈ సందర్భంగా దొంతగాని సత్యనారాయణ, వారి కళాబృందాన్ని సన్మానించి ప్రత్యేక అభినందనలు నిర్వాహకులు తెలిపారు. ఈ నృత్యప్రదర్శనలో డ్యాన్స్ మాస్టర్లు వీరబాబు, నాంజి, జొన్నలగడ్డ గోవిందు, భద్రాచలం, భవాని, శైలజ, అఖిల, మణిదీప్, రామకృష్ణ, శ్వేత, సీమ, నాగమణి, బిందు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఓపెన్ స్కూల్ ధరఖాస్తుల స్వీకరణ

*(తిపురారం,7ఆగష్టు,(ప్రభాతవార్త):*



తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్,ఇంటర్ ప్రవేశాల కొరకు ఈ నెల 8 నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,సమన్వయకర్త ఉమ్మడి సైదిరెడ్డి,సహాయ సమన్వయకర్త మాలోతన దశరథ నాయక్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.బుధవారం ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు.వివిధ కారణాలతో చదువు మధ్యలో ఆపేసిన అర్హులైనఆసక్తి గల అభ్యర్థులకు ఇది మంచి అవకాశమని, ప్రవేశం పొంది ఓపెన్ టెన్త్, ఒకే ఏడాదిలో ఇంటర్ పూర్తి చేసే అవకాశం ఉందన్నారు. అర్హులైన అభ్యర్థులు అవసరమైన ధ్రువపత్రాలతో 984957645, 8555917912 లను సంప్రదించాలన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరు పాటించాలి

## వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 7 (ప్రభాతవార్త)*





మనం నివసిస్తున్న పరిసరాల పరిశుభ్రత అందరు పాటిస్తే అంటువ్యాధులు ప్రబలకుండా ఉంటాయని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు. మున్సిపాల్టీ పరిధిలోని 1వ వార్డులో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పరిసరాలను శుభ్రం చేయడం, మురుగు నీరు తొలగించడం, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే పట్టణంలోని 14వ వార్డులో స్వచ్ఛదనం- పచ్చదనం కార్య క్రమంలో భాగంగా మురికి కాలువలను శుభ్రం చేసి కంపచెట్లు, పిచ్చిచెట్లు తొలగించి దోమలను మందు పిచికారీ చేసి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమాలలో 1వ వార్డు కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, 14వ వార్డు కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి, నాయకులు కోలపూడి యోహాన్, మున్సిపల్ సిబ్బంది నాగిరెడ్డి, జవాన్ వెంకటేశ్వర్లు, సీతారాములు, ఆర్‌పిలు ఇందిరాల నళిని, మంజుల, అంజమ్మ, పిచ్చయ్య, నారాయణ, ఆశా వర్కర్లుపారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# రావుల నరసయ్య మృతి బాధాకరం

*మోతె,7ఆగష్టు,(ప్రభాతవార్త):*

మండల పరిధిలోని సర్వారం గ్రామానికి చెందిన రావుల నరసయ్య, ప్రమాదవశాత్తు మృతి చెందడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి అన్నారు.బుధవారం నరసయ్య పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారివెంట కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.



# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

*మిర్యాలగూడ, అగస్టు 7 (ప్రభాతవార్త)*



పర్యావరణహితం కొరకు ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటండి..వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని మిర్యాలగూడ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగంట్ల లింగయ్య యాదవ్ అన్నారు.బుధవారం మిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామపంచాయతీలో నేను నా మిర్యాలగూడ భాగంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) ఆదేశానుసారం స్వచ్ఛదనం-పచ్చదనంకార్యక్రమాన్ని స్థానిక ప్రాథమిక పాఠశాల, 1,2 వార్డుల్లో పిచ్చి మొక్కలు తొలగించి డ్రైనేజీలోని చెత్తాను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిమాధవరెడ్డి, మాజీ ఎంపిటిసి అరుణబలరాంనాయక్, కాంగ్రెస్ నాయకులు మచ్చ వెంకన్న, సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, శ్యామ్, విజయ, ఫీల్డ్‌అసిస్టెంట్‌శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు ప్రమీల, నాగమ్మ, ఎఎన్ఎం శ్రీనివాస్, రహన్, ఆశావర్కర్లు పీరమ్మ, జ్యోతి లు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

*(తిపురారం,7ఆగష్టు,(ప్రభాతవార్త):*



మండలంలోని గ్రామశాఖ అధ్యక్షులు మండల వెంకన్న కుటుంబాన్ని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ బుధవారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మండలి వెంకన్న తండ్రి బోజయ్య, దశదినకర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భగత్‌కుమార్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ కామర్ల జానయ్య,యువజన నాయకులు మాతంగి నాగరాజు, సైదులు, సంజీవ చక్రవర్తి, తదితరులు ఉన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్‌గా సంజీవరెడ్డి

పెన్‌పహాడ్,7ఆగష్టు,ప్రభాతవార్త:

ఎల్ 24 లిఫ్టు ఇరిగేషన్ చైర్మన్‌గా మలిగిరెడ్డి సంజీవరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం అనంతారం గ్రామంలో జరిగిన అనంతారం,పొట్లపహాడ్ ఆయకట్టు కింద రైతులు సమావేశమై లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్‌గా మలిగిరెడ్డి సంజీవరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ ఎల్ 24 లిఫ్టు కింద ఉన్న రైతులందరూ ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రైతులందరికీ చివరి వరకు నీరందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గజ్జల సైదిరెడినడ,మాజి సర్పంచ్ భైరెడ్డి రాఘవరెడ్డి, జానిమియా ,వాటర్‌షెడ్ చైర్మన్ కొన్ని



జానయ్య,పొదిల నాగార్జున,దంతాల వెంకన్న,మామిడి వెంకటయ్య, గొర్ల అంజయ్య,రాంబాబు,పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా ప్రధాన కార్యదర్శిగా గంట భిక్షపతి

మద్దిరాల, ఆగస్టు 7 ప్రభాతవార్త:



సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా సమా వేశంలో నూతనకల్ మండలం దిర్శ నపల్లి గ్రామానికి చెందిన తెలం గాణ సాంస్కృతిక సారథి జిల్లా ప్రధాన కార్యదర్శిగా గంట భిక్షపతి ఏకగ్రీతంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. అలాగే సాంస్కృతిక సారధి కళాకారుల సమస్యల పట్ల మరింత బాధ్యతగా పని చేస్తానని, సాంస్కృతిక సారధి సగం బలోపేతం కోసం పని చేస్తానని అన్నారు.

## చేనేత కార్మికులకు ప్రభుత్వం పెద్దపీట

ఆలేరు ప్రభాతవార్త:



చేనేత కార్మిక సంక్షేమ సంఘానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని బుధవారం చేనేత కార్మికుల సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం స్థానిక వైఎస్ఎన్ గార్డెన్‌లో అధ్యక్షులు గట్టురాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయన మార్కండేయ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో చేనేత కార్మికుల కోసం ప్రత్యేక కేటాయింపులు అమలు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ జాతీయ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం, బేతి రాములు, చింతకింది మురళి, పద్మశాలి సంఘం అధ్యక్షులు పాశికంటి శ్రీనివాస్, యూత్ ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్, సిద్ధులు, ప్రకాష్, దారపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికురాలిని సన్మానించిన ఆలేరు ఎమ్మెల్యే

గుండాల ప్రభాతవార్త:




చేనేత దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి కలెక్టరేట్‌లో గుండాల చేనేత సహకార సంఘం సభ్యురాలు బిట్ట ఉమారాణిని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో వ్యవసాయ రంగం తర్వాత చేనేత పరిశ్రమనే అతి పెద్ద పరిశ్రమనని, చేనేత రంగానికి అందిస్తున్న సేవలను గుర్తించి కార్మికులను సన్మానించడం జరిగిందన్నారు. కార్మికులు చేనేత రంగానికి అందిస్తున్న సేవలను గుర్తించి ఇలాంటి పురస్కారాలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం చైర్మన్ దుడక ఉప్పలయ్య, దుడక సత్యనారాయణ పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధం

### -రూ.2లక్షల నగదు, వంట, ఇంట్లోని సామాగ్రి బుగ్గి పాలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలోని బుడిగే జంగాల కాలనీలో నివాసం ఉంటున్న చింతల ఐలయ్య పూరి గుడిసె బుధవారం ఉదయం విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌కు గురై పూర్తిగా దగ్ధమైంది. దీంతో గుడిసెలో ఉన్న సుమారు రూ.2లక్షల నగదు, ఇంట్లో ఉన్న వస్తువులు, వంట సామాగ్రి, బట్టలు పూర్తిగా భుగ్గి పాలయ్యాయి. ఆ సమయంలో నివాసముంటున్న చింతల ఐలయ్య కుటుంబం ప్రాణాలు కాపాడుకోవడానికి బయటకు పురుగులు తీశారు. చెలరేగిన మంటలు ఆర్పే ప్రయత్నాన్ని కాలనీవాసులు గ్రామస్తులు చేయగా ఫలితం లేకుండా పోయింది. ఎస్సై నాగుల ఉపేందర్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిపై దర్యాప్తు చేశారు. రాజాపేటలో ఫైర్ స్టేషన్ ఉంటే ఇంత నష్టం జరగదని, రాజాపేటలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు.

## రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మార్త వెంకటేశంకు ఆహ్వానం

రాజాపేట ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు మార్త వెంకటేశంకు కాచారం కైలాస పురం దేవాలయలో లక్ష్మి నారాయణ స్వామి కళ్యాణ ఆహ్వాన పత్రికను డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి అందజేశారు. బుధవారం ఆయన వివరాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కుకూటపు చంద్ర శేఖర్, ఆకుల రమేష్, బిజ్జాల మహేష్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మార్త వెంకటేశం మాట్లాడుతూ.. ఆర్యవైశ్య అర్చకులు అంజయ్య స్వామి పిలుపుమేరకు మన జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన నెమల కేదారి గౌడ్

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని బేడ బుడగ జంగాల కాలనీలో బుధవారం ప్రమాదవవశాత్తు అగ్నికి బూడిదైన చింతల ఐలయ్య ఇంటిని పరిశీలించి వెంటనే స్పందించి రూ.5వేలు ఆర్థిక సాయాన్ని స్వాతి చికెన్ సెంటర్ నమిలే కేదార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్ సమక్షంలో అందజేశారు. మానసిక ధైర్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు చింతల సత్తయ్య రాజు, చంద్రయ్య, వాన రాసి చంద్రయ్య, కనకయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొని పరామర్శించారు.

# సూర్యాపేట వార్త

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు

పెన్‌పహాడ్,7ఆగష్టు,ప్రభాతవార్త:




గ్రామాలలో ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎప్పటికప్పుడు మురికి నీటిని తొలగించుకొని ఆరోగ్యాలను కాపాడకోవాలని ఎంపిడివో జంజనాల వెంకటేశ్వరరావు అన్నారు. బుధవా రం మండల పరిధిలోని గూడెపుకుంట తండా గ్రామంలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 3వ రోజు గ్రామాన్ని సందర్శించి గ్రామ పంచాయతీ సిబ్బంది చేత డ్రైనేజిలను శుభ్రం చేయించి,పిచ్చి మొక్కలు తొలగింపజేసి పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించి మాట్లాడారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ,వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సతీష్,గ్రామ పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఔధార్యాన్ని చాటుకున్న రాజేషన్న యువసేన

### విద్యార్థులకు ప్లేట్లు,గ్లాసుల పంపిణి

పెన్‌పహాడ్,7ఆగష్టు,ప్రభాతవార్త:



మండల పరిధిలోని మాచారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి రాజేష్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా బుధవారం మాచారం,విద్యాసాగర్, గడిబండ,అనిరెడ్డి గూడెం గ్రామాలలో రాజేషన్న యువసేన సభ్యుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 20 వేల విలువ చేసే ప్లేట్లు,గ్లాసులను పంపిణి తమ నాయకునిపట్ల ఔదార్యాన్ని చాటుకున్నారు. అదేవిదంగా బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి పేదలకు అండగా నిలిచే రాజేష్ అన్న జీవితంలో ఇంకా ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని కోరారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు ఏ అవసరం వచ్చినా తాము ముందుంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంఈవో ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నకిరేకంటి రవి,రాజేషన్న యువసేన సభ్యులు భూక్యా నవీన్, భూక్యా అనిల్,ఇంటికాల రాజేష్,పల్లె నాగరాజు,లొడంగి విజయ్,చక్రవర్తి, భూక్యా నాగు, వీరేందర్,లొడంగి వినయ్,కారింగుల లింగస్వామి,హుస్సేన్,శివ,నితిన్, నాగార్జున,శ్రవణ్, చిత్రం పవన్,భూక్యా సందీప్, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

# డయేరియాపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

### -జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ కే.రామకృష్ణ

మోటకొండూర్ ప్రభాతవార్త: మోటకొండూర్ వర్షాకాలంలో చిన్నారులకు ప్రబలే డయేరియాపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ కే.రామకృష్ణ అన్నారు. డయేరియా క్యాంపెయిన్‌లో భాగంగా బుధవారం పిహెచ్‌సిని సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ సెంటర్, పిఎస్‌హెచ్‌సిలోని వివిధ రకాల రికార్డులను పరిశీలించారు. సిబ్బంది పనితీరునుపై సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బందికి పలు రకాల సూచనలు ఇచ్చారు. వైద్య సేవలను మరింతగా విస్తరించాలని సూచించారు. ఈనెల 31 వరకు స్టాఫ్ డయేరియా కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. తమ పిల్లలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. గృహ



సందర్శన చేసి ఓఆర్ఎస్ పంపిణీలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హారిక, డిపిహెచ్ఎన్ సత్యవతి, హెచ్ఈఓ భువనగిరి సత్యనారాయణ, పిహెచ్ఎన్ దేవ వర, హెచ్ఈఓ నరసయ్య, సూపర్వైజర్లు సుగుణ, అంజు, ఫార్మసిస్ట్ మమత, ల్యాబ్ టెక్నీషియన్ సునీత, ఏఎన్ఎం ధనమ్మ, పిహెచ్‌సి సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలి

మోటకొండూర్ ప్రభాతవార్త: గీతా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గీతా కార్మికులు ఉద్యమించాలని కల్లు గీతా కార్మికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు అన్నారు. అమరులైన బొమ్మగాని ధర్మ భిక్షం, బైరు మల్లయ్య, తోట మల్సూరు, సూదగాని ఎట్టయ్య లాంటి ఎందరో అమరవీరులు కల్లుగీత కార్మికుల సంక్షేమంకోసం తమ జీవితాలను త్యాగం చేసిన వారిని స్మరిస్తూ, వారు చూపిన మార్గంలో పోరాడాలని అన్నారు. ఆయన బుధవారం మండల కేంద్రంలో కల్లుగీత కార్మికుల సంఘం ఆధ్వర్యంలో కేజీకేఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన అమరుల యాది సభ మండల అధ్యక్షులు బోడిగే భిక్షపతి అధ్యక్షత జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గౌడ కల్లు గీత కార్మికుల ప్రయోజనాల కోసం నిరంతరం పనిచేసిన సిగ అంజయ్య, పోతగాని నరసయ్య, గడ్డం



నరసయ్య, గుండు పెంటయ్య, కల్లూరు సత్యనారాయణలను మండల కమిటీ తరపున శాలువలు కప్పి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ నాయకులు బొడిగే భిక్షపతి, కోల కృష్ణ, తండ పాండురంగం గౌడ్, స్థానిక సొసైటీ అధ్యక్షులు గాజుల బాలరాజు, ఉపాధ్యక్షులు లోడే ఉప్పలయ్య, కార్యదర్శి వంగాల స్వామి, మండల నాయకులు కల్లూరు సత్యం, సీస సత్యనారాయణ, పచ్చిమట్ల రమేష్, గుండ్లపల్లి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# నేత కార్మికులకు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### -ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

భువనగిరి ప్రభాతవార్త: నేతన్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, వారి సమస్యలను పరిష్కరిస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని రాయగిరి క్రాస్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు చేనేత కార్మికుల భారీ ర్యాలీని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగేలతో కలిసి ప్రారంభించారు. కలెక్టరేట్‌లో చేనేత కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. నేతన్నల సమస్యలను, డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తెచ్చి వారి ఆర్థిక సమస్యలను పరిష్కారిస్తామని తెలిపారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. బట్టను మనిషికి ఇచ్చింది నేతన్నేనని, అలాంటి నేతన్నల బాగు కోసం రైతు భరోసా లాగా నేతన్న భరోసాకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో చేనేత సొసైటీల ప్రతినిధులు గర్దాసు బాలయ్య, పిల్లలమర్రి శ్రీనివాసులు, దుదుక ఉప్పలయ్య చేనేత రంగం



పరిస్థితులపై మాట్లాడారు. కార్యక్రమంలో చేనేత రంగంలో విశేష కృషి చేసిన నేతన్నలకు సన్మానం చేశారు. కార్యక్రమంలో నేతన్నకు చేయూత కింద బీమా చెక్కులను అందించారు. తొలుత జ్యోతి ప్రజ్వలను గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చేనేత కళను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్, జిల్లా చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కామిల్ అహ్మద్, చేనేత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వాటర్ పైపులైన్, 3 వాటర్ ట్యాంకులు ప్రారంభం పారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట ప్రభాతవార్త: బుధవారం పట్టణంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రూ.38 కోట్ల 60 లక్షలతో అమృత్ 2.0 పథకం కింద యాదగిరిగుట్ట పట్టణమంతా నూతన వాటర్ పైప్‌లైన్ 3 వాటార్ ట్యాంకులు, 3 స్మశాన వాటికలకు 56 లక్షలతో శంకుస్థాపనలు చేశారు. 7వ వార్డు, గుండ్లపల్లి గ్రామ స్మశాన వాటిక ప్రహారీ గోడ, బోర్ వేయించుట, టాయిలెట్స్ నిర్మించుట, ఆర్చి గేటు నిర్మించుటకు శంకుస్థాపన, 8వ వార్డు వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయుటకు శంకుస్థాపన, 12వ వార్డులో స్మశాన వాటికకు గోడ నిర్మించుట దింపుడు గల్లాలు నిర్మించుటకు శంకుస్థాపన, 4వ వార్డు, 11వ వార్డులో గల అంగడిలో వాటర్ ట్యాంక్‌కు శంకుస్థాపన, రెండో వార్డ్, మూడో వార్డు లోపల స్మశాన వాటికలో ప్రహారీ గోడ నిర్మాణం దింపుడు గల్లాలు నిర్మాణానికి శంకుస్థాపన, ఎనిమిదో వార్డు అంగన్వాడీ సెంటర్‌కు శంకుస్థాపనలను ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధాహేమందర్ గౌడ్‌లు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్ మెడబోయిన కాటమరాజు యాదవ్, 1వ వార్డు కౌన్సిలర్ గౌలికర్ అరుణ రాజేష్, 3వ వార్డు కౌన్సిలర్ బూడిద సురేందర్, 4 వార్డు కౌన్సిలర్ సీసా విజయలక్ష్మి కృష్ణ గౌడ్, 5వ వార్డు కౌన్సిలర్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, 6వ వార్డు కౌన్సిలర్ బిట్టు సరోజహరీష్ తదితరులు పాల్గొన్నారు.



## యాద్రాద్రి భువనగిరి వార్త

# గుండాల మండల వాసికి ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు

గుండాల ప్రభాతవార్త:



ఎస్ఎల్‌పి సంస్థ ఎస్‌జెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని త్యాగరాయ గాన సభలో ప్రజా యుద్ధనౌక ఏపూరి సోమన్న, ఎల్‌వి సేవా వేదిక చైర్మన్ ఎల్‌వి కుమార్, హైకోర్టు అడ్వకేట్ రాపోలు ప్రభాకర్, ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల్ శ్రీనివాస్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి చేతుల మీదుగా యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలో జనతా టీవీలో మండల రిపోర్టర్‌గా పనిచేస్తున్న సూరారపు నరేష్ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ.. వార్త సేకరణలో భాగంగా నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు కృషి చేసిన సందర్భంగా తనకు అవార్డుతో సన్మానించడంతో బాధ్యత మరింతగా పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్‌పి ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, ఎస్‌జెఆర్ ఫౌండేషన్ చైర్మన్‌లు సామ శ్రీధర్, పంజాల వెంకట్ గౌడ్, తెలంగాణ మహిళా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగపురం పద్మ, ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ షానూర్ బాబా, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు కుక్కటపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాంపురంలో తల్లిపాల వారోత్సవాలు

గుండాల ప్రభాతవార్త:



మండలంలోని సీతారాంపురం గ్రామంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్ వైజర్ యాకూబ్ పాషా బేగం మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలను పట్టించినట్లయితే పుట్టిన బిడ్డకు రోగ నిరోధక శక్తిని పెరుగుతుందని అన్నారు. బిడ్డకు తప్పకుండా ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప ఏ పాలు తాగించవద్దని అన్నారు. ఈ సందర్భంగా పల్లె దవాఖాన డాక్టర్ నవనీత మాట్లాడుతూ.. తప్పకుండా తల్లిపాలే త్రాగించినట్లయితే బిడ్డ ఆరోగ్యంగా ఉండి పిల్లల ఎదుగుదల బాగుంటుందని అన్నారు. తల్లిపాల ముఖ్య విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జీవాని, జై నిర్మల, ఏఎన్ఎం సంఘి రేణుక, ఆశా వర్కర్ బొడిగ కవిత, ఆయాలు సుశీల, మంజుల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయానికి ప్రింటర్ బహుకరణ

గుండాల ప్రభాతవార్త: మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయానికి అనంతారం గ్రామానికి చెందిన చామల సోమిరెడ్డి పంపించిన ప్రింటర్‌ను అనంతారం మాజీ ఎంపీటీసీ బొంగు శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ జలకుమారికి అందజేశారు. ఈ కార్యక్రమంలోఇట్టబోయిన యాదగిరి తదితరులు పాల్గొ న్నారు.



# మన ఊరును పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత

## - ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

మేళ్లచెరువు ఆగస్టు 7 ప్రభాతవార్త




మండలకేంద్రమైన మేళ్లచెరువులో బుధవారం స్వచ ్ఛదనం- పచ్చదనం కార్య క్రమాలలో బాగంగా పుర వీధుల్లో, మురికి కాలువల్లో, ఇంటి పరిసరాలలో మురుగునీటి ని తొలగించారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చారు. త్రాగునీటి చేతి పంపులను మరమ్మతులు చేశారు. ఈ కార యక్రమాల్లో పాల్గొన్న ఎంపిడివో షేక్ ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ మన ఊరును పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్ యత అని అన్నారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాల గురించి, సీజనల్ వ్యాధులను అరికట్టే విషయాల గురించి, దోమల నివారణ గురించి, పారిశుద్ధ్యం, పరిశుభ్రత గురించి సుదీర్ఘంగా వివరించారు. మండలంలోని వెంకటరామాపురం, ఎర్రగట్టు తండా, వేపలమాదారం, వెల్లటూరు, హేమ్లతండా, కప్పలకుంట తండా, మంగలికుంట తండా, కందిబండ, నల్లబండగూడెం, రేవూరు, రామాపురం,యతిరాజపురం తండా, రామాంజనేయ తండా, గ్రామ పంచాయితీలలో స్వచ్ఛదనం- పచ్చదనం, పారిశుద్ధ్యం, పరిశుభ్రత, మురికి నీటిని తొలగించుట, పలు కార్య క్రమాలను నిర్వ హించారు. ఈ గ్రామపంచాయితీలలో జరిగిన సమావేశంలో సె ్పషల్ ఆఫీసర్లు తహసిల్దార్ పోలేని జ్యోతి, ఎంపివో తిరునగరు గోపి, పెద్ది శ్రీనివాసగౌడ్, డాక్టర్ ఉ షారాణి, గ్రామ పంచాయితీ కార్యదర్శులు మహ ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపు పవన్‌కుమార్, షేక్ మోసిన్, పందిళ్లపల్లి గురవారెడ్డి, కొత్త ఉపేందర్, కనిశెట్టి నాగేంద్రబాబు, గుగులోతు నాగలక్షి ్మ , షేక్ రషీద్, బండి రామకృష్ణ, కాంపాటి వెంకటేశ్వర్లు, మూనావత్ శ్రీనివాసరావు, గోరుగంటి దీప్తి, చక్కెర రాజశేఖర్‌రెడ్డిల ఆధ్వ ర్యంలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్య క్రమాలు నిర్వహించారు. గ్రామ పరిశుభ్రత, సీజనల్ వ్యాధులను అరికట్టడం గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్య క్రమా ల్లో గ్రామ పంచాయితీ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్ల మీదనే పశువులు, ఇబ్బందులు పడుతున్న ప్రయాణీకులు, ప్రజలు

## పట్టించుకోని మున్సిపాల్టీ పాలకవర్గం, పోలీస్ అధికారులు

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్టు 7 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిదిలో ప్రధాన రహదారిపై పశువులతో ప్రయాణీకులు, వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో రద్దీగాఉండే రహదారిపై గేదెలు, ఆవులు, రోడ్లమీద ఎక ్కడ పడితే అక్కడ నిలిచి ఉండటం వల్ల వచ్చీ పోయే వాహనదారులకు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు పట్టణంలో రహదారి విస్తరణ, అభివృద్ధి పనుల వల్ల ఒకవైపు రహదారిలోనే లారీలు, ట్రాక్టర్లు, ఆర్టీసి, స్కూల్ బస్సులు, ఆటోలు, ఇతర వాహనాలు నడుస్తూ నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై పశువులు ఇష్టం వచ్చినట్లుగా పడుకొని ఉండటం వల్ల రోడ్డు ప్రమాదాలు జరగడమే కాకుండా నోరులేని మూగజీవాలు సైతం గాయపడుతున్న సంఘటనలు ఎన్నో జరిగాయి. ఇంత జరుగుతున్నా మున్సిపాల్టీ ాలకవర్గం, స్థానిక పోలీసులు ఈ విషయంలో దృష్టి పెట్టకపోవడంతో ప్రయాణీకులు, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.



పశువుల యాజమానులు వాటి రక్షణ, నిర్వహణ పటి ్టంచుకోకుండా రోడ్ల మీదకు ఇష్టం వచ్చినట్లుగావదిలి వేస్తున్నా మున్సిపాల్టీ, పోలీస్ అధికారులు ఎందుకు చర్య తీసుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో అధికారులు చర్యలు తీసుకొని పశువులను గోశాలలకు తరలించి ప్రజలు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

## 2వరోజు కొనసాగిన న్యాయవాదుల నిరసన

హుజూర్‌నగర్‌రూరల్ ఆగస్టు 7 ప్రభాతవార్త

జనగామ పట్టణంలో ఒక కేసు విషయంలో వెళ్లిన న్యాయవాద దంపతులు అమృతారావు, కవిత దంపతులపై అక్కడి సిఐ, పోలీస్ సిబ్బంది దురుసుగా ప్రవర్తించి చేయి చేసుకోవడాన్ని నిరసిస్తూ హుజూర్‌నగర్ పట్టణ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు 2వ రోజు బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాద దంపతులపై దాడి చేసిన సిఐని వెంటనే సస్పెండ్ చేసి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో అనేక చోట్ల న్యాయవాదులపై జరుగుతున్న భౌతిక దాడిని తీవ్రంగా ఖండించారు. న్యాయవాదులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌లకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాలువ శ్రీనివాసరావు, అంబటి శ్రీనివాసరెడ్డి, జక్కుల నాగేశ్వరరావు, చనగాని యాదగిరి, వట్టికూటి అంజయ్య, ధూళిపాల శ్రీనివాసరావు, చక్రాల వెంకటేశ్వర్లు, మద్దుల నాగేశ్వరరావు, మీసాల అంజయ ్య, ప్రవీణ్‌కుమార్, గోపినాధ్, శంకర్‌నాయక్, శ్రీనునాయక్, కొట్టు సురేష్, పాలేటి శ్రీనివాసరావు, మహేష్‌నాయక్, నాగరాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.



## దళిత మహిళను హింసించిన ఎస్ఐని డిస్మిస్ చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్టు 7 ప్రభాతవార్త



దొంగతనం ఆరోపణలతో ఒక దళిత మహిళను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌లో థర్డ్ డిగ్రీతో వేధించిన షాద్‌నగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రామిరెడ్డిని ఉద్యోగం నుంచి తొలగించాలని పలువురు ప్రజా సంఘాల నాయకులు కోరారు. బుధవారం దళిత మహిళకు న్యాయం చేయాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి ప్రజా సంఘాల, జెఏసి నాయకులు సోమగాని నరేందర్‌గౌడ్, కళాకారుడు బాదె నర్సయ్యలు మాట్లాడుతూ గత నెల 24న దొంగతనం ఆరోపణలతో సైదరాబా ద్ కమీషనరేట్ పరిధిలో గల షాద్‌నగర్‌లో అంబేద్కర్ కాలనీకి చెందిన దళిత మహిళ సునితను ఆమె మైనర్ కుమారుడు ముందు షర్ట్, నిక్కర్ తొడిగి రాత్రి 8గం .ల సమయంలో చిత్రహింసలు పెట్టి వేధించారని అన్నారు. ప్రభుత్వం ఒకవైపు ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలుచేస్తామని చెపుతున్నా ఆచరణలో ఇలాంటి అధికారుల వల్ల పోలీస్ వ్యవస్థకు మచ్చ ఏర్పడుతుందని తెలిపారు. హింసించిన ఎస్ఐపై ఎసీ ్స, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయడంతోపాటు ఉద్యోగం నుంచి తొలగించా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కు ల సంఘం జిల్లా అధ్యక్షుడు దారా మనోహర్, లింగం కృష ్ణ, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్ నగర్ వార్త

# ప్రజలంతా ఆరోగ్యంగా ఉండేందుకు స్వచ్ఛదనం - పచ్చదనం

మేళ్లచెరువు ఆగస్టు 7 ప్రభాతవార్త



మండలంలోని వెంకటరామాపురం గ్రామంలో బుధవారం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాలను గ్రామ ప్రజలంతా కలిసి ముమ్మరంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా గ్రామ పంచాయితీ కార్యదర్శి ఆకాశపు పవన్‌కుమార్ మట్లాడుతూ గ్రామ ప్రజలంతా ఆరోగ్యంగా ఉండేందుకు స్వచ్ఛదనం- పచ్ఛదనం కారక్రమాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. దోమలను నివారించేందుకు, సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు గ్రామ ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్ర మాలలో నాగరాజు, శంభమ్మ, వెంకటేశ్వర్లు, రామిరెడ్డి, వైద్య సిబ ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాచయితీ సిబ్బంది, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ప్రణాళికబద్ధంగా చదివితేనే విజయాలు సొంతమవుతాయి

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్టు 7 ప్రభాతవార్త



విదా ్యర్థులు ప్రణాళికబద్ధంగా చదివితేనే విజయాలు సొంతమవుతాయని మోటివేషన్ సీ ్పకర్ సిహెచ్.అనిల్‌కుమార్ అన్నారు. బుధవారం ఎండిఆర్ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదా ్యర్థులు అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదల, సరైన అవగాహన అవసరమనా ్నరు. ఒత్తిడిని జయిస్తూ ఇష్టంగా చదివితే విజయం సాధించడం సులువని విద్యార్థులకు వివరించారు. ఈ కార యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్.భూపాల్‌రెడ్డి, ఏవో నర్సిరెడ్డి, అధ్యాపకులు వెంకటరెడ్డి, వి.భగత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా గోదాదేవి జయంతి ఉత్సవం

మేళ్లచెరువు ఆగస్టు 7 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవంకటేశ్వరస్వామి ఆలయంలో , శ్రీనగర్ కాలనీలో వేంచేసియున ్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీక ళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ ంలో శ్రావణ బుధవారం గోదాదేవి అమ్మవారి జయంతి ఉత్స వ కార్యక్రమాలు కన్నులపండువగా జరిగాయి. అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు, అభిషే కములు, హారతులు, విశేష అర్చనలు, పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాదుని రంగభట్టరాచా ర్యులు, నల్లాన్‌చక్రవర్తుల వెంకట ప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలతో, కూదేలైన చేనేత పరిశ్రమ

-చేనేత పరిశ్రమ రక్షణ, కార్మికుల ఉపాధికై ఉద్యమిద్దాం

-చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు

మోత్కూరు ప్రభాతవార్త:

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత పరిశ్రమ పరిరక్షణ, కార్మికుల ఉపాధికై, ఏనేత కార్మికులందరూ ఐక్యంగా ఉద్యమించాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపునిచ్చారు. మోత్కూర్ మండల పాలడుగు గ్రామంలో మహాత్మగాంధీ విగ్రహానికి చేనేత నూలు చిట్టెలతో దండలు వేసి నివాళులు అర్పించారు. చేనేత పరిశ్రమ రక్షణ, కార్మికుల ఉపాధి కోసం, చేనేత కార్మికులు ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధంగా కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు చింతకింది సోమరాజు, జెల్ల సత్యనారాయణ, వడ్డేపల్లి లక్ష్మణ్, జెల్ల సుదర్శన్, పారిపల్లి నాగరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైన మోత్కూర్ విద్యార్థి

మోత్కూరు ప్రభాతవార్త:



మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బైపిసి గ్రూపుకు చెందిన పర్వీనా కౌశిర్ కేంద్ర మానవ వనరుల శాఖ ఆధ్వర్యంలో అందించే ఉపకార వేతనానికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.ప్రభాస్ టీస్ తెలిపారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే వారికి మాత్రమే ఇచ్చే జాతీయ ఉపకార వేతనం ఎంపికకు పర్వీనా కౌశిక్ ఎంపికైనదని ఆయన తెలిపారు. మొదటి సంవత్సరంలో 30వేలతో ప్రారంభమై ఐదు సంవత్సరాల వరకు ప్రతి సంవత్సరం రూ.10వేలు పెంచుతూ రూ.2,50,000 ఉపకార వేతనం ఆమెకు లభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో 927 కట్ ఆఫ్ మార్కులతో మోత్కూర్ కళాశాల విద్యార్థులకు గత సంవత్సరం ముగ్గురికి అవకాశం లభించిందని. ఈ సంవత్సరం 961 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

మోత్కూరు ప్రభాతవార్త:



మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘం మోత్కూర్ మండల కార్మిక సంఘం, చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పాసి కంటి లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారిన చేనేత కార్మికుల బతుకులు మారడం లేదని, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం నేతన్నలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల చేనేత కార్మిక సంగం అధ్యక్షులు వంగరి రాములు, ప్రధాన కార్యదర్శి పోచం కన్నయ్య, రైస్కంపేట అధ్యక్షులు కొక్కుల సత్యనారాయణ, చేనేత సహకార సంఘం మేనేజర్ వేముల నరసయ్య, దోర్నాల నరహరి, రేగోటి సత్యనారాయణ, రేగోటి శ్రీనివాస్, కొక్కుల రమేష్, కొక్కుల వరలక్ష్మి, పాషికంటి నరసమ్మ, పద్మశాలి కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు..

## పెండింగ్ డీఎలను వెంటనే విడుదల చేయాలి

మోత్కూరు ప్రభాతవార్త:



ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మెతుకు సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మోత్కూర్ మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టులను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని, పిఆర్సి కమిటీ నివేదికను తప్పించుకొని వెంటనే ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఏ.వెంకటాచారి, మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఏ.సత్తయ్య, నాయకులు దర్శనం వెంకన్న, ముక్కంల లింగమల్లు, డి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

తిరుమలగిరి ప్రభాతవార్త:



జాతీయ చేనేత దినోత్సవం తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత సంఘం జిల్లా నాయకులు వంగరి బ్రహ్మం మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగానికి, కార్మికుల సంక్షేమం కోసం ఉన్న పథకాలను అమలు చేసి కొత్త పథకాలు రూపొందించి చేనేత పరిశ్రమను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ సీనియర్ నాయకులు మహేశ్వరం జయచందర్, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు తుమ్మ చంద్ర మౌళి, బిసి పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు దుస్సా రామ్మూర్తి, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ పూర్ణచందర్, తొండ గ్రామ పద్మశాలి సంఘం నాయకులు చింతకింది సోమనారాయణ, నోముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

తిరుమలగిరి ప్రభాతవార్త:

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో సందర్భంగా మున్సిపాలిటీలోని అనంతారం గ్రామంలో గర్భవతులకు, బాలింతలకు, తల్లులకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ శాగంటి అనసూర్య మాట్లాడుతూ.. అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రీరామరక్ష. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టాలని, ముర్రుపాలతో బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని, మొదటి ఆరు నెలలు శిశువుకు తల్లిపాలు ఇస్తే జీర్ణకోశ సంబంధిత సమస్యలు తలెత్తవని అన్నారు. బిడ్డకు తల్లిపాలను మించిన దివ్య ఔషధం మరొకటి లేదన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాజియా, అంగన్వాడీల సూపర్వైజర్ ఖైరున్నిసా, ఏఎన్ఎం బేబీ, అంగన్వాడీ టీచర్లు వెంకటమ్మ, ధనమ్మ, ఆశ దసరమ్మ, ఆయాలు సునీత, లలిత, గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## నల్లబండగూడెంలో ఇంటింటికి ముమ్మరంగా పారిశుద్ధ్యం, పరిశుభ్రత

మేళ్లచెరువు ఆగష్టు 7 ప్రభాతవార్త



మండలంలోని నల్లబండగూడెం గ్రామంలో బుధవారం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాల్లో భాగంగా గ్రామంలోఉన్న అన్ని ఇండ్లలో, పశువుల కొట్టాలలో, మురి కి కాలువల్లో పారిశుధ్యం, పరిశుభ్రత కార్య క్రమాలను ముమ్మరంగా నిర్వ హించారు. మురికి నీటిని తొల గించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ కార్యదర్శి బండి రామకృష్ణ మాట్లాడుతూ దోమలను, ఈగలను నివారించి ఆరోగ్యాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో గ్రామపంచాయితీ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తండాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అధిక ప్రాధాన్యత

మేళ్లచెరువు ఆగష్టు 7 ప్రభాతవార్త



మండలంలోని హేమ్లతండాలో బుధవారం స్వచ్ఛదనం- పచ్చదనం కార్య క్రమాల్లో భాగంగా పుర వీధులు, మురికి కాలువలను ముమ్మరంగా పరిశుభ్రం చేసి చెత్త ను తొలగించే కార్య క్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ కార్యదర్శి కనిశెట్టి నాగేంద్రబాబు మాట్లాడుతూ తండాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, తండాలోని ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని, దోమలను నివారించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో పంచాయితీ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గిరిజన కుటుంబాల ప్రజలు పాల్గొన్నారు.

## కొక్కుల సత్యనారాయణకు దక్కిన అరుదైన గౌరవం

మోత్కూరు ప్రభాతవార్త:

పీపుల్ ప్లాజాలో బుధవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డును మార్కండేయ చేనేత సహకార సంఘం అధ్యక్షులు కొక్కుల సత్యనారాయణ అందుకున్నారు.



# పెండింగ్ ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ సిసిఎల్ఏ నవీన్ మిట్టల్

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

వివాదంలో ఉన్న అటవీ, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఉమ్మడి సర్వే నిర్వహించాలని రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు సిసిఎల్ఏ నవీన్ మిట్టల్ అన్నారు. పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులన్నిటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆయన అన్నారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో ధరణిపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారం విషయమై గడిచిన రెండు నెలలు ఉన్నతస్థాయిలో 5 వీడియో కాన్ఫరెన్స్‌లో నిర్వహించి పెండింగ్ దరఖాస్తులను ఒక కొలిక్కి తీసుకరావడం జరిగిందని తెలిపారు. నల్గొండ జిల్లాలో గడిచిన నెలన్నర వ్యవవధిలో 26,000 అప్లికేషన్లకు గాను 19000 కు పైగా దరఖాస్తులు పరిష్కరించి మంచి ప్రతిభ కనబర్చడం పట్ల ఆయన రెవెన్యూ అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటిని తక్షణమే పరిష్కరించాలని ఇందుకు తహసీల్దార్లు సమయాన్ని నిర్ధేశించుకోని పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా పెండింగ్ ఎక్కువగా ఉన్న మండలాల తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి నిలపాలన్నారు. 13 మండలాల్లో 90 శాతం కన్నా ఎక్కువగా దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని తక్కువ ఉన్న మండలాల తహసీల్దార్లు సైతం ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. తహసీల్దార్లు ఎప్పటికప్పుడు సమయానుకూలంగా దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి సారించాలని ఇకపై ఎప్పటి దరఖాస్తులు అప్పుడే పరిష్కరించాలని ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్‌లో ఉంచవద్దని చెప్పారు. రీ సర్వే సెటిల్‌మెంట్ రిజిస్టర్ (ఆర్ఎస్ఆర్) సేత్వార్ విస్తీర్ణంలో తేడాలను సమీక్షిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు నుండి ఆరు లక్షల వరకు కేసులు ఆర్ఎస్ఆర్ దాటి ఉన్నాయని ధరణి స్పెషల్ డ్రైవ్ తర్వాత ఆర్ఎస్ఆర్ పరిశీలన జరిపి కేటగిరి వారిగా విభజించి వాటిని పరిష్కరించే ఏర్పాటు చేయాలన్నారు. అటవీ, రెవెన్యూ హద్దులు, వివాదాలకు సంబంధించి వివాదం ఉన్నచోట సంయుక్త సర్వే నిర్వహించాలని ఏలాంటి సమస్య లేనివి నిజమైన వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే ధరణి పార్ట్-బిలో ఉన్న దరఖాస్తులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆర్ఎస్ఆర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు. మండలానికి ఒక గ్రామాన్ని మోడల్‌గా తీసుకోని తహసీల్దార్లు ఈ పని పూర్తి చేయాలన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ధరణి దరఖాస్తుల స్వీకరణ పరిష్కారం వివరిస్తూ గడిచిన నెల రోజుల్లో వీలైనన్ని ఎక్కువ దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని మొత్తం 26 వేల దరఖాస్తులకు గాను ప్రస్తుతం 7000 మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని కొన్ని మండలాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే చేయాల్సిందేనని కొన్నిచోట్ల ప్రభుత్వ భూముల సమస్య ఉందని దామరచర్ల, అడవిదేవులపల్లి, తిరుమలగిరి సాగర్ వంటి మండలాల్లో సమస్యలు ఎక్కువగా ఉన్నాయని అలాగే దేవాలయ భూములకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాల్సి ఉందని సాధ్యమైనంత త్వరగా ధరణి దరఖాస్తులన్ని పరిష్కారిస్తామని అలాగే ఇతర సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని తెలిపారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, సిసిఎల్ఏ రాష్ట్ర కార్యాలయాధికారి లచ్చిరెడ్డి, ధరణి రాష్ట్ర కమిటీ సభ్యులు భూమి సునిల్, డిఎఫ్ఓ రాజశేఖర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ సుబ్రహ్మణ్యం, ఆర్డీవోలు రవి, శ్రీనివాసరావు, శ్రీరాములు, తహసీల్దార్లు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# గ్రామాలలో పచ్చదనం...పరిశుభ్రత ఎంతో అవసరం

-మూడో రోజు కొనసాగుతున్న స్వచ్ఛదనం,పచ్చదనం కార్యక్రమం

-ఎంపిడివో ఎల్,చంద్రమౌళి,ఎంపివో ఎస్.వెంకన్న

*పెద్దఅడిశర్లపల్లి,ఆగష్టు07,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం,పచ్చదనం రెండో రోజు కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలోని అధికారులు త్రాగునీరు,వాననీరు మురికినీరు, పాఠశాల కార్యలయంలో చుట్ట ప్రక్కల ఉన్న పిచ్చి మొక్కలు వంటి సమస్యలపై గ్రామంలోని వీధుల వెంట పర్యటించి పరిశీలించడంతో పాటు తక్షణ చర్యలు తీసుకోవడం వంటి పనులు అదికారులు నిర్వహించారు, బుదవారం నాడు మండల కేం ద్రంలో ఎంపిడివో ఎల్,చంద్రమౌళి,ఎంపివో ఎస్.వెంకన్న గ్రామంలో ఉన్న త్రాగునీరు సమస్యలతో పాటు ప్రభుత్వ,ప్రయివేటు,పాఠశాల కార్యలయంలోని పరిసరా ప్రాంతాలను,స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను వారు పరిశీలించి సమస్యలపైన సంబందించిన అదికారులకు సలహాలు,సూచనలు చేయడం జరిగింది, గ్రామాలలో ఉన్న వాటర్ ట్యాంకులలో బ్లీసింగ్ పౌడర్,మురికినీరు,వాననీరు నిల్వ ఉన్న చోటు తక్షణ చర్యలు చేపట్టారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు



తమ ఇంటి పరిసరా ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు,లేనియెడల రానున్నది వర్షకాలం కాబట్టి దోమలు వ్యాప్తి చెంది విషజ్వరాలు రావడం జరుగుతుందని తెలిపారు,మండలంలో ప్రజలందరు గ్రామంలో కొనసాగుతున్న స్వచ్ఛదనం,పచ్చదనం కార్యక్రమంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు,ఈ కార్యక్రమంలో ఏఈ దనంజయ్య, పంచాయతీ కార్యదర్శి ఎ,భద్రయ్య,నాగేష్,శివశంకరాచారి,సైదులు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలి

-గుడిపల్లి ఎస్ఐ డి.నర్సింహులు



**పెద్దఅడిశర్లపల్లి,ఆగష్టు07,ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ,వాతావరణ కాలుష్య నివారణకు ప్రతీ ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలని గుడిపల్లి ఎస్ఐ డి.నర్సింహులు అన్నారు, బుదవారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం,పచ్చదనం వనమహోత్సవంలో భాగాంగా పోలీసు స్టేషన్ ఆవరణంలో పోలీసు సిబ్బందితో కలిసి ఆయన మొక్కలను నాటారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రజలు, ప్రజాప్రతినిధులు,యువకులు వన మహోత్సవంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు అయి మొక్కలను నాట్టడంతో పాటు వాటి సంరక్షణ చర్యలను తీసుకోవాలని ఆయన కోరారు,ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరా ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయం అంటే అంటే పండుగ

దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

*డిండి, ఆగష్టు 7,ప్రభాతవార్త*



డిండి మండల పరిధిలోని వీరబోయినపల్లి గ్రామ సమీపంలో డిండి లిఫ్టు ఇరిగేషన్ టన్నుల భూమి పూజ కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి డిండి లిఫ్టు ఇరిగేషన్ టన్నెల్‌కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఈ ప్రాజెక్టు ద్వారా మత్స్య కార్మికులకు, రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. 9నెలలలో ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ,అన్నిశాఖల అధి కారులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,పార్టీ అధ్యక్షులు రాజేష్‌రెడ్డి,మాజీ జెడ్పిటిసి దేవేందర్ రావు, సిరాజ్ ఖాన్, జాలె నర్సింహారెడ్డి, భాస్కర్‌రెడ్డి,నాగార్జునరెడ్డి, జంగారెడ్డి, కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, లక్పతి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర జనరల్ సెక్రటరీ

*నకిరేకల్ 07 ప్రభాతవార్త*



ప్రధానమంత్రి నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను తక్షణమే అమలు చేయాలని మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితరావు ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, నకిరేకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*ప్రభాతవార్త, సూర్యాపేట:*



ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వైద్యులకు సూచించారు. సూర్యాపేటలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, చివ్వేంల కెజిబివిని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, డైరెక్టర్ అర్చన సురేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిరుపేదలకు విద్య, వైద్యంలలో అత్యవసర సదుపాయాలను కల్పించడానికి పర్యటించినట్లు ఆమె తెలిపారు. అనంతరం చివ్వేంల మండల కేంద్రంలోని కస్తూర్భ గాంధీ బాలికల విద్యాలయంని సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిటీడెంట్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ గురురాజ్, డాక్టర్ జనార్ధన్, డీఈఓ అశోక్, కెజిబివి ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన భాను నాయక్

*ప్రభాతవార్త, సూర్యాపేట:*



సూర్యాపేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి(డిఐఈఓ)గా వి.భానునాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఇంటర్ విద్యా అధికారులు ప్రకటించిన డిఐఈఓ బదిలీలలో భాను నాయక్ సూర్యాపేట జిల్లాలో సీనియర్ ప్రిన్సిపాల్ కావడంతో ఆయనను నియమించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ప్రస్తుతం బాధ్యతల్లో ఉన్న జానపాటి కృష్ణయ్య భాను నాయక్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రిన్సిపాల్ పి.యాదయ్య, డి.పాండయ్యతో పాటు టిజిజెఎల్ఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్ణాటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.వెంకటేశ్వర్లు, జి.శ్రీనివాస్, జిజెఎల్ఎ అధ్యక్షుడు మద్దిమడుగు సైదులు, అధ్యాపకులు విడిఎస్ ప్రసాద్, రమేష్, వెంకన్న, శ్రీనివాస్‌లతో పాటు మాజీ డిఐఈఓ రుద్రంగి రవి, అధ్యాపకులు అశోక్ రెడ్డి, హేమ్లా నాయక్, నవీన్, రవి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మూసీ ప్రాజెక్టు సమాచారం

కేతేపల్లి, ఆగస్టు 07, ప్రభాతవార్త: ఉమ్మడి నల్లగొండ లో నాగార్జునసాగర్ తర్వాత రెండవ పెద్దదైన మూసీ ప్రాజెక్టు వివరాలు బుధవారం సాయంత్రం వరకు ఈ విధంగా ఉన్నాయి. మూసీ ప్రాజెక్టు వాటర్ లెవల్ 645 ఫీట్లు కాగా 641.50 ఫీట్లు నీరు నిల్వ ఉన్నది. రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యం 4.46 టియంసిలు కాగా ప్రస్తుతం 3.57 టియంసిల నీరు వచ్చి చేరింది. కుడి, ఎడమ కాలువల ద్వారా 334.54 క్యూసెక్కు నీరు విడుదల అవుతుండగా ఇన్‌ఫ్లో 334.54 క్యూసెక్కులుగా వున్నదని ప్రాజెక్టు ఏఈ ఉదయ్ కుమార్ తెలిపారు.

# రోడ్ల మీదనే పశువులు, ఇబ్బందులు పడుతున్న ప్రయాణీకులు, ప్రజలు

**- పట్టించుకోని మున్సిపాల్టీ పాలకవర్గం, పోలీస్ అధికారులు**

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 7 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలో ప్రధాన రహదారిపై పశువులతో ప్రయాణీకులు, వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో రద్దీగాఉండే రహదారిపై గేదెలు, ఆవులు, రోడ్లమీద ఎక్కడ పడితే అక్కడ నిలిచి ఉండటం వల్ల వచ్చీ పోయే వాహనదారులకు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు పట్టణంలో రహదారి విస్తరణ, అభివృద్ధి పనుల వల్ల ఒకవైపు రహదారిలోనే లారీలు, ట్రాక్టర్లు, ఆర్టీసి, స్కూల్ బస్సులు, ఆటోలు, ఇతర వాహనాలు నడుస్తూ నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహ దారిపై పశువులు ఇష్టం వచ్చినట్లుగా పడుకొని ఉండటం వల్ల రోడ్డు ప్రమా దాలు జరగడమే కాకుండా నోరులేని మూగజీవాలు సైతం గాయ పడుతున్న సంఘటనలు ఎన్నో జరిగాయి. ఇంత జరుగుతున్నా మున్సిపాల్టీ పాలకవర్గం, స్థానిక పోలీసులు ఈ విషయంలో దృష్టి పెట్టకపోవడంతో ప్రయాణీకులు, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. పశువుల



యాజమానులు వాటి రక్షణ, నిర్వహణ పట్టించుకోకుండా రోడ్ల మీదకు ఇష్టం వచ్చినట్లుగావదిలి వేస్తున్నా మున్సిపాల్టీ, పోలీస్ అధికారులు ఎందుకు చర్య తీసుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో అధికారులు చర్యలు తీసుకొని పశువులను గోశాలలకు తరలించి ప్రజలు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

# సాగర్‌లో కొనసాగుతున్న నీటి విడుదల

*మొదటి పేజి తరువాయి*

పర్యాటకులు రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి తరలిరావడంతో సాగర్‌లో పర్యాటకుల సందడి కోలహాలంగా మారింది. ఈ ప్రాంతంలోని పర్యాటక ప్రాంతాలైన బుద్ధవనం, విజయ విహార అతిథిగృహం, కొత్త వంతెన, పాత వంతెన ప్రధాన జల విద్యుత్ కేంద్రం వెళ్లే రహదారి, అనుపు, సాగర్ మాత దేవవాలయం, ఎత్తిపోతల జలపాతం వద్ద పర్యాటకులు సందడి చేశారు. ఈ ప్రాంతాల్లో ఉదయం నుంచి కొద్దిపాటి చిరుజల్లులు కురుస్తున్నప్పటికి వర్షాన్ని లెక్క చేయకుండా పర్యాటకులు వర్షంలో తడుస్తూ ఆహ్లాదంగా గడిపారు. కాగా నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాల్లో విరివిగా లభించే చేపలతో ప్రత్యేక వంటకాలు తయారు చేయించుకోని ఇష్టంగా తింటూ పర్యాటకులు కోలాహలం చేశారు. సాగర్‌లో సందర్శనకు వచ్చిన పర్యాటకులు ప్రధాన డ్యాం పైకి వెళ్లడానికి డ్యాం పరిసరాల్లోకి వెళ్తుండగా గమనించిన ఎస్‌పిఎఫ్ సిబ్బంది మరియు స్పెషల్ కమాండో సెంట్రల్ ఫోర్స్ అడ్డుకోని ప్రధాన డ్యాం పైకి ఎవరికి అనుమతి లేదని పర్యాటకులకు వివరించారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్



ఎన్‌ఎస్పి అధికారులు మాట్లాడుతూ ప్రధాన డ్యాం పై భాగానికి ఇతరులు ఎవరికి అనుమతి లేదని నాగార్జునసాగర్ డ్యాం భద్రతా కారణాల దృష్ట్యా పర్యాటకులంతా అర్థం చేసుకోని సహకరించాలని పర్యా టకులను కోరుతున్నారు. కృష్ణా నది పరివాహక ప్రాంతంలో వర్షపాతం పైన నీటి ఇంట్లో నిల్వాలు ఆధారంగా సాగర్ డ్యాం గేట్లు ఎత్తడం, నిలిపివేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

# అధికారులు చేసిన తప్పిదాలకు మూల్యం చెల్లించుకుంటున్న అన్నదాతలు

*మొదటి పేజి తరువాయి*

పరిష్కరించడానికి రైతు వేదికల్లో విస్తారణ అదికారుల ద్వారా ధరఖాస్తులు స్వీకరించారే తప్ప వారి సమస్యలప రిష్కారానికి అడుగులు వేసే వాతావరణం అధికారుల్లో కని పించడం లేదు. కాగా .. ప్రభుత్వం డిశంబర్ 12 2018 తరువాత పంట రుణాలు పొంది డిశంబర్ 09, 2023 మధ్యకాలంలో పంట రుణాలు పొందిన కుటుంబాలకు రూ. 2లక్షల లోపు మాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినా రుణం పొందిన తరువాత కొంతమంది రైతులు చనిపోగా తక్షణమే రెవెన్యూ అధికారులు రేషన్‌కార్డుల నుంచి తొలగింపులు చేసిన సంఘటనలు ఉన్నాయి. ఫలితంగా రుణమాఫీ జాబితాలో రేషన్‌కార్డునే ప్రమాణికంగా తీసుకోవడంతో సదరు రైతు కుటుంబానికి రుణమాఫీ నిధులు అందకుండా పోయాయి. దీనికి తోడు కొన్ని బ్యాంకుల్లో పంట రుణాలు పొందిన చిన్న, సన్నకారు రైతులకు తొలి విడత, మలి విడత మంజూరు చేసిన జాబితాలో గల్లంతు కావడంతో బాధిత రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదిస్తే తమ లాగింగ్‌లో నో డాటా ఫండ్ అనే సమాచారం మాత్రమే కనిపిస్తుందని, ఇటువంటి పరిస్థితుల్లో తాము ఏమీ చేయలేమని చేతులెత్తేస్తున్నారనే తప్ప వారి గోడును పరిష్కరించే మార్గం చూపకపోతుండడం పట్ల పలువురు రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితి యాదాద్రి జిల్లాల్లో అనేక మండలాల్లో నెలకొన్నది. రేషన్‌కార్డులు లేని చిన్న, సన్నకారు రైతుల పరిస్థితి వర్ణనాతీతం. ప్రభుత్వం రూ. 2లక్షల వరకు పంట రుణం మాఫీ చేస్తున్నామని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన రూ. 2లక్షలకు పైన



రుణాలు ఉన్న కుటుంబాలు తిరిగి చెల్లించాల్సిందేనని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నప్పటికి రూ. 2లక్షల పైన ఉన్న రుణాలను తిరిగి బ్యాంకులకు చెల్లిస్తేనే మాఫీలో చోటు దక్కుతుందా ..? మాఫీ చేసిన తరువాత పైన ఉన్న నిధులను బ్యాంకులకు చెల్లిస్తేనే పంట రుణాలు రెన్యువల్ చేస్తారా అన్న సందేహాలపై వ్యవసాయ శాఖ అన్నదాతలకు స్పష్టతను ఇవ్వలేక పోతున్నారు. ఆధార్, బ్యాంకు ఖాతాలో, పట్టదారు పాస్ పుస్తకాల్లో ఏ మాత్రం వ్యత్యాసం ఉన్నా సదరు రైతులకు రుణమాఫీ జాబి తాలో చోటు దక్కడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సాంకేతిక కారణాలతో రుణమాఫీ జాబితాలో పేర్లు గల్లంతైన రైతులకు ప్రయోజనం కలిగించేలా క్షేత్రస్థాయిలోని వ్యవసాయ అధికారులకు సవరణల లాంగింగ్‌లను ఇచ్చి అన్నదాతలకు ఉపశమనం కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మహా సిమెంట్‌కు దక్కిన జాతీయ స్థాయి 5 స్టార్ రేటింగ్ అవార్డ్

*మేళ్లచెరువు ఆగష్టు 7 ప్రభాతవార్త*

స్థానిక మై హోం ఇండ స్ట్రీయస్ మహా సిమెంట్‌కు బుధవారం న్యూ ఢిల్లీలో జరిగిన ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ అవార్డ్ ప్రదానోత్సవ కార్యక్రమంలో మేళ్లచెరు వు, చౌటపల్లి గనులకు జాతీయ స్థాయి 5 స్టార్ రేటింగ్ అవార్డు లభించింది. ఇట్టి అవార్డును కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి, సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే చేతుల మీదుగా మై హోం సిమెంట్ ఎండి. జూపల్లి రంజిత్‌రావు, మై హోం సిమెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాస రావులు అందుకున్నారు. ఈ సందర్భంగా పరిశ్రమలో జరిగిన కార్మి కుల, ఉద్యోగుల సభలో ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మేళ్ళచెరువు, చౌటపల్లి గనులకు జాతీయస్థాయి అవార్డు లభిం చడం పట్ల కార్మి కులను, ఉద్యోగులను అందరినీ అభినందించారు. స్వీట్లు పంపిణీ



చేశారు. ఈ కార్యక్రమాలలో పరిశ్రమ అధికారులు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేకుండా ముసురుతో వర్షం

*మొదటి పేజి తరువాయి*

సూర్యా పేట జిల్లావ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు వర్షానికి బుధవారం 305.2 వర్షపాతం నమోదైంది. మంగళవారం ఉద యం నుండి బుధవారం ఉదయం వరకు జిల్లావా ్యప్తంగా 13.3 సరాసరి వర్షపాతం నమోదైంది. నాగారంలో 2.8, తిరుమలగిరి 3.1, తుంగతుర్తి 2.5, మద్దిరాల 6.7, నూతనకల్3.4, జాజిరెడ్డిగూడెం 6.0, సూర్యాపేట 29.7, ఆత్మకూర్ ఎస్ 11.4, మోతే 11.8, చివ్వెంల 24.3, పెన్‌పహాడ్ 22.4, మునగాల 11.9, నడిగూడెం 21.1,అనంతగిరి 14.2, కోదాడ 12.5, చిలుకూరు 14.2, గరిడేపల్లి 8.1, నేరేడుచర్ల 14.9, పాలకీడు 9.0, మఠంపల్లి 26.8, హుజూర్‌నగర్ 13.2, మేళ్లచెరువు 22.6, చింతలపాలెం 12.6 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది.

# డల్లాస్ పర్యటనలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఘన స్వాగతం

*నల్లగొండ అర్బన్, ఆగష్టు 07, ప్రభాతవార్త :*



అమెరికా పర్యటనకు వెళ్లిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినీపోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి డల్లాస్‌లో సామ భరత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రికి ఘన స్వాగతం పలికారు. తెలంగాణ ఎస్‌ఆర్ఐలు సామ భారత రెడ్డి, పాశం సందీప్ రెడ్డి, సతీష్ రెడ్డి, కోమటిరెడ్డి, రవికిరణ్ రెడ్డి, చలసాని రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం జీవితంలో భాగం కావాలి

**స్వచ్ఛదనం-పచ్చదనం నోడల్ అధికారి కడవేరు సురేంద్రమోహన్**

*చిట్యాలరూరల్, ఆగష్టు 7, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ప్రజల జీవితంలో భాగం కావాలని స్వచ్ఛదనం - పచ్చదనం నోడల్ అధికారి, రాష్ట్ర గనులు, భూగర్భశాఖ ప్రభుత్వ కార్యదర్శి, నల్లగొండ జిల్లా వాసి కడవేరు సురేంద్రమోహన్ అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని బుధవారం నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని ఆరెగూడెంలో ఆయన పరిశీలించారు. వనమహోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో ఆయన జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర, డీఆర్డీవో పీడీ నాగిరెడ్డి, డీపీవో కె. మురళీ, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. నాటిన మొక్కలకు విద్యార్థులు ప్రతిరోజూ నీటిని పోసి పెంచాలని సూచించారు. ఈసందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. సీజనల్ వ్యాధులు ప్రబలడానికి కారణాలు, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్ఫలితాల గురించి తెలియజెప్పారు. దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటి పెంచాలనే ఉన్నత లక్ష్యంతో ప్రభుత్వం ఈకార్యక్రమం చేపట్టిందన్నారు. ఇందులో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. మొక్కలు నాటడం వల్ల వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, ప్రాణవాయువును అందించి వాతావరణంలో సమతుల్యతను ఏర్పరుస్తాయన్నారు. ఈమొక్కలతో పాటు వివిధ రకాల పండ్లు, ఔషధ గుణాలున్న మొక్కలను కూడా నాటినట్లయితే ఫలాలు పొందడమే కాకుండా ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చన్నారు. వీటిని అరికట్టాలంటే సమిష్టిగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ప్రతి వార్డు, గ్రామంలో విధిగా నిర్వహించాలని, ఇది నిత్యం జరిగే కార్యక్రమం అని చెప్పారు. గ్రామాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, ఎంపీవో సత్యనారాయణ, ఏపీవో వనం శ్రీలత, పంచాయతీ కార్యదర్శులు ఎం. కృష్ణయ్య, శారద, గోలి మల్లేష్, లింగస్వామి, శ్రీధర్‌రెడ్డి, గౌతమ్, హెచ్‌ఎం సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



# యాదగిరీషుని హుండీ ఆదాయం లెక్కింపు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:





ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి 30 రోజుల హుండీ ఆదాయం ఆలయ అధికారులు లెక్కించారు. కొండ కింద సత్యనారాయణ స్వామి వ్రతం మండపంలో స్వామివారి హుండీ ఆదాయాన్ని లెక్కించగా ఆదాయం రూ.2,66,68,787 వచ్చింది. మిశ్రమ బంగారము 87 గ్రాములు, మిశ్రమ వెండి 3 కిలోల 300 వందల గ్రాములు, అమెరికా డాలర్లు 1354, ఆస్ట్రేలియా డాలర్లు 60, యూఏఈ దిరమ్స్ 50, నేపాల్ రుపీస్ 20, సౌదీ అరేబియన్ రియల్ 203, సింగపూర్ డాలర్స్ 4, కువైట్ దినర్ 3, కతర్ రియల్ 102, ఒమన్ బైస 400, శ్రీలంక రుపీస్ 200, కెనడా డాలర్స్ 170, న్యూజీలాండ్ డాలర్స్ 50, యూరోప్ యూరో 80, కేన్య శిలాంగ్స్ 50, ఈజిప్ట్ పౌండ్స్ 5, కాజాకిస్తాన్ కాజాకిస్తాని 20, స్కోట్లాండ్ స్టెర్లింగ్ 5, థాయిలాండ్ భట్ 40, కంబోడియా రియల్ 10,10,000 ఆదాయం వచ్చినట్లుగా ఆలయ కార్య నిర్వహణ అధికారి భాస్కరరావు తెలిపారు.

## చేనేత రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

-మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద

భువనగిరి ప్రభాతవార్త:



చేనేత రంగం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని రాష్ట్ర మహిళా కమిషనర్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. భువనగిరి జిల్లాలోని పోచంపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగ అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. చేనేత కార్మికులను ప్రోత్సహించడం అందరి బాధ్యత అని చెప్పారు. అనంతరం చేనేత మహిళా కార్మికుల సమయాలను అడిగి తెలుసుకుని అండగా ఉంటామని భరోసా కల్పించారు. జియో ట్యాగ్ ఉన్న మహిళలకు, చేనేత అనుబంధ కార్మికుల సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు.

## తల్లిపాలే బిడ్డకు మొదటి టీకా

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని టేకుల సోమవారం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రామన్నపేట సీడీపీఓ వెంకటరమ పాల్గొని మాట్లాడుతూ.. పిల్లలకు తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి, తల్లిపాలలో ఉండేటువంటి విటమిన్స్ మినరల్స్ గురించి తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా లాగా పనిచేస్తుందని, పుట్టగానే వెంటనే తల్లిపాలు పట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ సమీరా, సూపర్వైజర్ పారిజాత, స్కూల్ హెడ్మాస్టర్, ఏఎల్ఎంఎస్సి కమిటీ చైర్మన్, అంగన్వాడీ టీచర్, హెల్పర్, తల్లులు పాల్గొన్నారు.

## మాజీ పట్వారీ నివాళులు అర్పించిన బీఆర్ఎస్ బృందం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన మాజీ పట్వారి ఇండ్ల సత్తయ్య మృతదేహం వద్ద బుధవారం బీఆర్ఎస్ నాయకులు నివాళులు అర్పిస్తూ కుటుంబాన్ని పరామర్శించారు. రాజాపేట మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ కుటుంబానికి మానసిక ధైర్యం అందించారు. సట్టు తిరుమలేశతో పాటు మాజీ జెడ్పిటీసీ చామకూర గోపాల్ గౌడ్, మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుంటి కృష్ణ, రఘునాథపురం మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్, గణేష్, చిగుళ్ల గణేష్, మంత్రాల సుమన్, గ్రామ పెద్దలు, ఇతర నాయకులు, యువకులు పరామర్శించిన వారిలో ఉన్నారు.


## వైద్యం కోసం బాలింతలు, చిన్నారులకు వరద కష్టాలు

కొత్తగూడెం, ఆగస్టు 7 - ప్రభాతవార్త

బుధవారం కురిసిన భారీ వర్షానికి రామవరంలోని మాతాశిశు కేంద్రానికి రహదారి లేకుండా బాలింతలు, చిన్నారులు వైద్యం కోసం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. వరదల వల్ల బాలింతలు, చిన్నారులు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని ఆయన ఆస్పత్రి వద్దకు బుధవారం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని ఉన్న ఏకైక మాతాశిశు కేంద్రానికి రోజుకు సుమారు 200 మంది వైద్య సేవల కోసం వస్తుంటారని, అదే విధంగా జిల్లాలో ఏకైక ఆస్పత్రి కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి గర్భిణీలు ఇక్కడికి వచ్చి డెలివరీలు చేపించుకుంటారని తెలిపారు.

## వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ నిర్మాణంకు రూ.5,01,116 వేల విరాళం

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 7 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన పేరూరి అశోక్ జ్యోతి దంపతులు మట్టపల్లి దేవస్థానం ఆర్యవైశ్య సత్రంలో నిర్మిస్తున్న వాసవిమాత కన్యకాపరమేశ్వరి దేవాలయ నిర్మాణంకు వారి తల్లిదండ్రులు నరేంద్రుని రామయ్య, బుచ్చమాంబ జ్ఞాపకార్థం రూ.5,01,116 వేలను బుధవారం దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజే శారు. ఈ సందర్భంగా దాతలు అశోక్ జ్యోతి దంపతులను నిర్మాణ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఆలయం నిర్మాణానికి దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు గెల్లి విద్యాసాగర్, ఒరుగంటి నర్సింహారావు, ఒరుగంటి ముత _య్య, భక్తులుపాల్గొన్నారు.

## జిల్లా ప్రజాపరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్

### బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

ఖమ్మం, ఆగస్టు 7, ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ బుధవారం పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు ఆయన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయానికి వెళ్లి ప్రత్యేక అధికారిగా బాధ్యతలను చేపట్టారు. ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పదవీకాలం ఈనెల 6తో ముగిసిపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ప్రజాపరిషత్‌లకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజాపరిషత్ ప్రత్యేక అధికారిగా పదవి బాధ్యతలను స్వీకరించారు. జిల్లా ప్రజా పరిషత్ సీఈవో ఎస్.వినోద్, డిప్యూటీ సీఈఓ నాగలక్ష్మి, జిల్లా ప్రజా పరిషత్ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది జిల్లా కలెక్టర్‌కు స్వాగతం పలికారు. అనంతరం బదిలీపై రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజా పరిషత్ సిఇఓగా వెళ్లనున్న ఎస్.వినోద్‌ను కలెక్టర్ శాలువా కప్పి సన్మానించారు. ఆయన జిల్లాకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జెడ్పి సీఈఓ ఎస్.వినోద్, డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

హ్యాండ్ టు అసోసియేషన్ భవనంలో ఏ బిడ్డి సత్యం అధ్యక్షతన బుధవారం జాతీయ చేనేత దినోత్సవం అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దిడ్డి సత్యం మాట్లాడుతూ.. అందరూ విడిగా చేనేత వస్త్రం ధరించి చేనేత పరిశ్రమలు కాపాడుకుందాం అని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శ్రీహరి లక్ష్మీనారాయణ, రేగొండ రాజు, కొంగరి లక్ష్మీనారాయణ, సిరికొండ బాలరాజు, బింగి వైకుంఠం, కోడూరి పాండు, బచ్చు నరేందర్, సిద్దులు కృష్ణ, కైరం కొండ రమేష్, రేగొండ దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



బుధవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి సిల్క్ చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో, యాదగిరిగుట్ట పట్టణ పద్మశాలి సంఘం, అఖిలభారత పద్మశాలి అన్నసత్రం యాదగిరిగుట్ట వారి ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేనేత సహకార సంఘం అధ్యక్షులు నార నరేందర్, కార్యదర్శి మెరుగు కిష్టయ్యలు చేనేత సమస్యలు ప్రభుత్వానికి విన్నవించుకోవడంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి, స్థానిక ఎమ్మార్వోకి చేనేత కళాకారులు, పద్మశాలి కులస్తులందరూ మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమన్ని యాదగిరిగుట్ట అఖిలభారత పద్మశాలి అన్నసత్రం కార్యనిర్వాహక అధ్యక్షులు దీకొండ జోగయ్య, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్, కోశాధికారి బడుగు మల్లేశం సత్ర కమిటీహాల్లో జరిగిన చేనేత మహిళా చేనేత వృత్తిపైన ఉన్నవారందరినీ శాలువాలతో సన్మానించారు.

## గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయం చేసిన లక్ష్మణ్

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట జంగాల కాలనీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు బుధవారం గుడిసె రాలిపోయి ంలో ఉన్న వస్తువులు దగ్ధం కాగా బాధితుడు చింతల ఐలయ్యను గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గౌటె లక్ష్మణ్ రూ.5వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి రాజు, సట్టు తిరుమలేష్, ఎర్రగోకుల జస్వంత్, జడల శేఖర్, చింతల రాజు, వారణాసి కనకయ్య, చింతల సత్తయ్య, చింతల రాజయ్య, చింతల చంద్రయ్య, వారణాసి రామకృష్ణ, పరిమడ్ల కనకయ్య, పూస రాజు, గౌట్ రాజు ప్రశాంత్, కిట్టి పాల్గొన్నారు. చింతల ఐలయ్యకు గౌటె లక్ష్మణ్ మానసిక ధైర్యాన్ని అందించారు.